





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 186 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు బుధవారం 12 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 186 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE WED 12 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎవరనేది చూడం

- అసెంబ్లీలో చంద్రబాబు ప్రసంగం
- శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక గంజాయి, డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపుతామని వెల్లడి మహిళా భద్రతకు శక్తి యాప్ రూపకల్పన చేశామని వివరణ



ంపెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాసనసభలో శాంతిభద్రతల అంశంపై ఆయన ప్రసంగించారు. మహిళల రక్షణకు ప్రభుత్వం శక్తి యాప్‌ను అందుబాటులోకి తెచ్చిందని, ఆడబిడ్డల జోలికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గత ప్రభుత్వం శాంతిభద్రతల పరిరక్షణలో పూర్తిగా విఫలమైందని, ప్రజలు స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితులు నెలకొన్నాయని ఆయన విమర్శించారు.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వినియోగం పెరగడానికి గత పాలకుల నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. ఈ సమస్యను అరికట్టడానికి "ఈగల్" వ్యవస్థను ప్రవేశపెట్టామని, గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గంజాయి సాగు చేసేవారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. డ్రగ్స్ రవాణాను అడ్డుకోవడానికి సరిహద్దుల్లో ప్రత్యేక ఏజెన్సీలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సోషల్ మీడియాలో అసభ్యకర రాతలు రాసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు. గత పాలకులు రాజకీయ లబ్ధి కోసం దిగజారి, మహిళలపై వ్యక్తిగత దూషణలు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుతం అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని, తీవ్రవాదం అరికట్టడానికి, మత సామరస్యాన్ని పెంపొందించడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల భూములను కాపాడటానికి ప్రభుత్వం ల్యాండ్ గ్రాబింగ్ నిషేధ చట్టాన్ని తీసుకువస్తోందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు భూ మాఫియాకు పాల్పడ్డారని, ప్రభుత్వ, పేదల భూములను కొట్టేశారని ఆయన ఆరోపించారు. నేరాలను అరికట్టడానికి రాత్రి సమయంలో డ్రోన్ పెట్రోలింగ్, సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, 26 సైబర్ సెక్యూరిటీ స్టేషన్లను నెలకొల్పుతున్నామని ఆయన అన్నారు.వివేకా హత్య కేసును గుర్తు చేస్తూ, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిని ఉపేక్షించబోమని చంద్రబాబు స్పష్టం చేశారు. తన 45 ఏళ్ల రాజకీయ జీవితంలో హత్యా రాజకీయాలకు తావు లేదని ఆయన తేల్చి చెప్పారు. నియోజకవర్గాల్లో శాంతి భద్రతల పర్యవేక్షణ ఎమ్మెల్యేల బాధ్యత అని, పోలీస్ యంత్రాంగాన్ని అప్రమత్తం చేస్తామని ఆయన అన్నారు.మహిళా భద్రతకు శక్తి యాప్ ఎంతగానో ఉపయో గపడుతుందని, ఆపదలో ఉన్న మహిళలు ఫిర్యాదు చేస్తే వెంటనే పోలీసులు స్పందిస్తారని చంద్ర బాబు తెలిపారు. గత ప్రభుత్వం దిశా యాప్ పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆయన విమర్శిం చారు. మహిళల భద్రత విషయంలో పోలీసులు అప్రమత్తంగా లేకపోతే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



## ఆడుకుందాం రండి...

### ఎమ్మెల్యేలను క్రీడా పోటీలకు ఆహ్వానించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

- ఎమ్మెల్యేల ఒత్తిడి తగ్గించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు
- ఈ నెల 18, 19, 20 తేదీల్లో ఎమ్మెల్యేలకు పోటీలు
- విజేతలకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం

పెన్ పవర్ డెస్క్:రండి... క్రీడా పోటీల్లో పాల్గొనండి అంటూ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు ఎమ్మెల్యేలను ఆహ్వానించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియాలో స్పందించారు. నిత్యం ప్రజాసేవలో తలమునకలయ్యే రాజకీయ నేతలకు ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగించేందుకు క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఈ పోటీలు మార్చి 18 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు.

వివరాలు 2లో..

## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలి



వైసీపీ అధినేత జగన్ అసెంబ్లీ సమావేశాలకు వెళ్లకపోవడంపై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ స్పందించారు. అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఇక, ఇటీవల కాలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన డీలిమిటేషన్ అంశంపైనా

వివరాలు 2లో..

## అదుపుతప్పిన బస్సు... నలుగురి మృతి



పెన్ పవర్ డెస్క్:కర్నూలు జిల్లాలో ఆర్టీసీ బస్సు అదుపుతప్పి రెండు బైక్ లను ఢీ కొట్టింది. దీంతో నలుగురు దుర్మరణం పాలయ్యారు. జిల్లాలోని ఆదోని మండలం పాండవగల్లులో మంగళవారం ఉదయం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కర్ణాటకకు చెందిన ఆర్టీసి బస్సు ఈ ప్రమాదానికి కారణమని స్థానికులు తెలిపారు.

వివరాలు 2లో..

## పాకిస్థాన్ లో రైలును హైజాక్ చేశారు!

- పాకిస్తాన్ రైలును హైజాక్ చేసిన బలూచిస్తాన్ మిలిటెంట్స్ : రైలులో 400 మంది ప్రయాణికులు
- బలూచిస్థాన్ కోసం పోరాడుతున్న బీఎల్‌ఏ
- జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై దాడి
- 400 మంది ప్రయాణికులను బందీలుగా పట్టుకున్న వైనం



పెన్ పవర్ డెస్క్:పాకిస్థాన్ లో ఓ ఎక్స్ ప్రెస్ రైలును హైజాక్ చేశారు. బలూచిస్తాన్ ను స్వతంత్ర ప్రాంతంగా గుర్తించాలన్న డిమాండ్ తో పోరాడుతున్న బలూచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) ఈ దుశ్చర్యకు పాల్పడింది. వందలాంది మంది ప్రయాణికులను

వివరాలు 2లో..

## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ

- మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ
- గంగాజలంతో పాటు పలు బహుమతులు అందజేసిన నరేంద్ర మోదీ
- మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్న నరేంద్ర మోదీ



పెన్ పవర్ డెస్క్:మారిషస్‌లో పర్యటిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆ దేశ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు మహా కుంభమేళా నుంచి తీసుకువెళ్లిన పవిత్ర జలాన్ని అందించారు.

వివరాలు 2లో..

## సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ

- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు లేఖ
- 9 పేజీల లేఖ రాసిన 400 మంది ఆర్టీసీ కార్మికులు
- చిన్న చిన్న పొరపాట్లకు తమను తొలగించారని ఆగ్రహం
- పెద్ద పెద్ద స్కాంలు చేశారంటూ సజ్జనార్‌పై ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌పై అవినీతి ఆరోపణలు చేస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు ప్రముఖులకు

వివరాలు 2లో..

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- తమిళనాడు సహా దక్షిణాది రాష్ట్రాలలో సీట్లు పెరుగుతాయన్న రాజ్‌నాథ్ సింగ్
- పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా ఉంటుందన్న రాజ్‌నాథ్ సింగ్
- అభ్యంతరాలు ఉంటే ఆ అంశాలను స్టాలిన్ లేవనెత్తవచ్చన్న కేంద్ర మంత్రి



పెన్ పవర్ డెస్క్:నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాల కు అన్యాయం జరుగుతుందనే వాదనలో నిజం లేదని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తమిళనాడు సహా ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళలో కూడా సీట్ల సంఖ్య పెరుగుతుందని ఆయన అన్నారు. పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని తమిళనాడు, తెలంగాణ, కేరళ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. పార్లమెంటులో తమిళనాడుకు ప్రాతినిధ్యం తగ్గుతుందని స్టాలిన్ అంటున్నారు.

వివరాలు 2లో..

## అన్ని కేసుల్లో పోసానికి బెయిల్ జైలు నుంచి విడుదలకు లైన్ క్లియర్

- బెయిల్ మంజూరు చేసిన కర్నూలు మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
- రూ. 20 వేల పూచీకత్తు, ఇద్దరు జామీనతో బెయిల్ మంజూరు
- పోసాని నేడు జైలు నుండి విడుదలయ్యే అవకాశం



పెన్ పవర్ డెస్క్:అసభ్యకర వ్యాఖ్యల కేసులో అరె స్టైన నటుడు పోసానికి బిగ్ రిలీఫ్ లభించింది. ఆదోని, విజయవాడ కోర్టుల్లో పోసానికి బెయిల్ మంజూరు అయ్యింది. ఇప్పటికే రాజంపేట, నరసరావుపేట కోర్టుల్లో బెయిల్ మంజూరైన పోసానికి ఇది బిగ్ రిలీఫ్ అనే చెప్పాలి. ప్రస్తుతం కర్నూలు జైలులో ఉన్న పోసాని బుధవారం ( మార్చి 12 ) జైలు నుంచి రిలీజయ్యే ఛాన్స్

వివరాలు 2లో..

## మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి

- ఏపీలో ఆందోళనల బాటపడుతున్న అంగన్వాడీలు
- అంగన్వాడీల తరపున గళం వినిపించిన షర్మిల
- అంగన్వాడీల డిమాండ్లు న్యాయబద్ధమైనవని స్పష్టీకరణ




పెన్ పవర్ డెస్క్:అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీలకు న్యాయం చేస్తామని హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం, ఇప్పుడు వారికి తీరని అన్యాయం చేస్తోందని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపించారు. రాష్ట్రంలో అంగన్వాడీలు ఆందోళనల బాటపడుతుండడం పట్ల ఆమె స్పందించారు. మాట తప్పి

వివరాలు 2లో..

## అమెరికాలో పాకిస్తాన్ రాయబారికి నో ఎంట్రీ!

- పాక్ రాయబారి వాగన్‌కు అమెరికాలో ప్రవేశం నిరాకరణ.
- సరైన పత్రాలున్నా, తిప్పి పంపిన అమెరికా అధికారులు.
- వీసాలో వివాదాస్పద అంశాలే కారణమంటున్న అధికారులు.
- విచారణకు ఆదేశించిన పాకిస్థాన్ విదేశాంగ శాఖ.



పెన్ పవర్ డెస్క్:అమెరికా అధికారులు తుర్క్‌మెనిస్థాన్‌లోని పాకిస్థాన్ రాయబారి కె.కె. ఎహ్సాన్ వాగన్‌ను లాస్ ఏంజెలెస్‌లో ప్రవేశించకుండా నిలిపివేశారు. సరైన వీసా, ప్రయాణ పత్రాలు ఉన్నప్పటికీ ఆయనను తిప్పి పంపినట్లు సమాచారం. ఈ సంఘటన దౌత్యపరంగా చర్చనీయాంశమైంది .ఎహ్సాన్ వాగన్ సెలవుల నిమిత్తం లాస్ ఏంజెలెస్‌కు వెళు తుండగా విమానాశ్రయంలో అమెరికా ఇమ్మిగ్రేషన్ అధికారులు అడ్డుకున్నారని 'ది న్యూస్' పత్రిక పేర్కొంది. ఆయన వీసాలో కొన్ని వివాదాస్పద అంశాలను

వివరాలు 2లో..

## వరద బాధితులకు జగన్ రూ.1 కోటి ఇచ్చారన్న బొత్స... ఇవ్వలేదన్న మంత్రి పార్థసారథి



- గత ఏడాది విజయవాడను ముంచెత్తిన వరదలు
- వరద బాధితులకు రూ.1 కోటి విరాళం ప్రకటించిన జగన్
- ఈ అంశంపై నేడు శాసనమండలిలో చర్చ
- ప్రభుత్వంపై తమకు నమ్మకం లేదన్న బొత్స
- అందుకే పార్టీ తరపున తామే సాయం పంపిణీ చేశామని వెల్లడి

పెన్ పవర్ డెస్క్:గతంలో విజయవాడ వరద బాధితులకు వైసీపీ అధినేత జగన్ రూ.1 కోటి విరాళం ప్రకటించిన అంశం నేడు ఏపీ శాసనమండలిలో చర్చకు వచ్చింది. వరద బాధితులకు జగన్ రూ.1 కోటి ఇచ్చారని విపక్ష నేత బొత్స సత్యనారాయణ అన్నారు. అందుకు మంత్రి పార్థసారథి స్పందిస్తూ... ప్రభుత్వానికి జగన్ విరాళం ఇవ్వలేదని స్పష్టం చేశారు. దాంతో బొత్స స్పందిస్తూ ... కూటమి ప్రభుత్వంపై తమకు నమ్మకం లేదని, అందుకే జగన్ ప్రకటించిన కోటి రూపాయాల విరాళాన్ని తామే వరద బాధితులకు అందజేశామని వెల్లడించారు. అందుకు తానే బాధ్యత తీసుకున్నానని వివరించారు. వరద బాధితులకు పార్టీ తరఫున సాయం అందించామని చెప్పారు. ఈ క్రమంలో, మండలిలోనే ఉన్న రాష్ట్ర హెూంమంత్రి అనిత స్పందిస్తూ... జగన్ ప్రకటించిన రూ.1 కోటి విరాళంపై విచారణ కమిటీ వేసేందుకు సిద్ధమని అన్నారు.

## ఎడిటర్ వ్యూ

# ఇంట గెలిచే ప్రయత్నంలో రాహుల్

"నాతో వచ్చేదెవరు.. యుద్ధం చేసేదెవరు?" అంటూ బాహుబలి సినిమాలో ఓటమి నైరాశ్యంలో ఉన్న సైన్యానికి ధైర్యం చెప్పి కార్యోన్ముఖులను చేసిన సైన్యాధ్యక్షుడి డైలాగ్ అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పుడు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పరిస్థితి అలాగే ఉంది. ఓవైపు ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ ముప్పేట దాడి చేస్తోంది. కాంగ్రెస్ చేతిలో ఉన్న ఒక్కొక్క రాష్ట్రాన్ని కైవసం చేసుకుంటూ ముందుకెళ్తోంది. వరుసపెట్టి ఎన్నికల్లో గెలుపొందుతూ దూసుకెళ్తోంది. చాణక్యుడి రాజనీతితో పాటు అన్ని రకాల యుద్ధతంత్రాలను అమలు చేస్తూ గెలుపే పరమావధిగా ఆ పార్టీలో ప్రతి ఒక్కరూ కలసికట్టుగా శ్రమిస్తున్నారు. కానీ అందుకు పూర్తి భిన్నమైన పరిస్థితి కాంగ్రెస్‌లో నెలకొంది. నేతలకు స్వార్థ ప్రయోజనాలు, పదవులు, తమ గెలుపు తప్ప పార్టీ గెలుపు ముఖ్యం కాదు. కొందరైతే ఉండేది ఇక్కడ (కాంగ్రెస్‌లో), పనిచేసేది మరో పార్టీ కోసం అన్నట్టుగా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఇచ్చే తాయిలాలకు లొంగిపోయి సొంత పార్టీ ప్రయోజనాలను తాకట్టు పెట్టేస్తున్నారు. ఈ విషయం గ్రహించిన రాహుల్ గాంధీ.. పార్టీని సమూలంగా ప్రక్షాళన చేయాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం చేపట్టిన రెండ్రోజుల కసరత్తులో ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి.కాంగ్రెస్ పార్టీలో నెలకున్న పరిస్థితులపై అవగాహన పెంచుకున్న రాహుల్ గాంధీ గుజరాత్ పర్యటనలో కుండబద్దలు కొట్టినట్టు మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న నేతలు, కార్యకర్తలను గుర్తించాల్సిన అవసరం ఉందని అన్నారు. "గుజరాత్‌లో మా పార్టీలో రెండు రకాల కార్యకర్తలు ఉన్నారు. మొదటి రకం నిజాయితీగా పార్టీ కోసం శ్రమిస్తూ ప్రజలతో మమేకమై ఉన్నారు. రెండో రకం ప్రజలకు దూరంగా బీజేపీకి దగ్గరగా ఉన్నారు. ఆ పార్టీకి బీ–టీమ్‌గా పనిచేస్తున్నారు" అంటూ ఫైర్ అయ్యారు. గుజరాత్‌లో మూడు దశాబ్దాలుగా అధికారం అందుకోలేకపోవడానికి ఈ కోవర్టులే కారణమంటూ నిందించారు. అలాంటి వారు 10 మంది నుంచి 40 మంది వరకు ఉన్నా సరే.. వాళ్లందరినీ పార్టీ నుంచి తొలగించి ఒక సందేశం పంపాలి అని రాహుల్ వ్యాఖ్యానించారు.రాజకీయాలు, చరిత్ర కాలంలో యుద్ధాలు ఒకటే. ప్రేమలో, యుద్ధంలో ఏదైనా సమంజసమే అని దానర్థం. గెలుపు కోసం బీజేపీ వంటి కొన్ని పార్టీలు అన్ని రకాల వ్యూహాలు, యుద్ధ తంత్రాలను అమలు చేస్తుంటాయి. ఆ క్రమంలో ప్రత్యర్థులను తమవైపు తిప్పుకోవడం ఒక వ్యూహం. అలాంటి వ్యూహాలకు సులభంగా చిక్కేది ఎవరంటే.. దేశంలోని కాంగ్రెస్ పార్టీ నేతలే. ఈ పరిస్థితి కేవలం గుజరాత్ వంటి రాష్ట్రానికే పరిమితం కాలేదు. తెలంగాణలోనూ కొందరు నేతలు భారత రాష్ట్ర సమితి కు కోవర్టులుగా పనిచేశారన్న ఆరోపణలు ఎదుర్కొన్నారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ వెతికితే కోవర్టులు చాలా మంది కనిపిస్తారు. పార్టీ గెలిచే అవకాశం లేదన్న నిరాశ, నిస్పృహలు ఆవహించినప్పుడు ఈ తరహా పరిస్థితి ఎక్కువగా తలెత్తుతుంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో రాజకీయాలు విపరీతమైన ఖర్చుతో కూడుకున్నాయి. తాను గెలిచినా పార్టీ ఓడితే.. ఎన్నికల్లో పెట్టిన ఖర్చు తిరిగి రాబట్టుకొనే అవకాశం ఉండదు. ఇలాంటప్పుడు అధికారంలోకి ఉన్నవారితో చేతులు కలిపితే కనీసం పెట్టుబడి వెనక్కి వస్తుంది అన్నది కొందరి ఆలోచన. కొందరైతే ఇదంతా ఎందుకని.. ఏకంగా గెలుపొందిన తర్వాత పార్టీ ఫిరాయించి మరీ అధికార పక్షంలో చేరిపోతున్నారు. ఎలాగూ స్పీకర్ అధికారపక్షం నుంచే ఉంటారు కాబట్టి పదవీకాలం పూర్తయ్యేవరకు తమ అనర్హత వేటు వంటి చర్యలు ఉండవన్న భరోసా వారికి ఎలాగూ ఉంటుంది. కాంగ్రెస్ నుంచి ఫిరాయించిన స్థాయిలో బీజేపీ వంటి సైద్ధాంతికంగా బలంగా ఉన్న పార్టీల నుంచి జరగవు. అంటే కాంగ్రెస్ పార్టీలో తమ నేతలను కట్టిపడేసే సైద్ధాంతిక బలం కూడా లేదని అర్థమవుతోంది.కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువ అన్న మాట తరచుగా వినిపిస్తూ ఉంటుంది. నిజమే. అది ఏ స్థాయిలో అంటే.. నేతలు పార్టీకి నష్టం కలిగినా ఫర్వాలేదు అన్న స్థాయిలో కుమ్మలాడుకునే స్థాయిలో అక్కడ ప్రజాస్వామ్యం ఉంటుంది. పార్టీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తూ సవాళ్లు, విమర్శలు లేవనెత్తినా సరే అక్కడ చెల్లబాటవుతుంది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర మరియు ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో జరిగిన అనేక అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత పార్టీలో జాతీయస్థాయిలో అంతర్గత కలహాలు, గందరగోళంతో పోరాడుతోందని స్పష్టంగా తెలుస్తుంది. శశి థరూర్ నుంచి ముంతాజ్ అహ్మద్ వరకు చాలా మంది సీనియర్ పార్టీ నాయకులు పార్టీలో తమ పాత్రలతో సంతోషంగా లేరని బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు.పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇండియా కూటమి సభ్యులు కూడా రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ముందు ఇంట నెగ్గి, రచ్చ గెలవాలని.. ఆ క్రమంలో పార్టీలో ప్రక్షాళన చేపట్టి తనవెంట వచ్చే వారిని మాత్రమే ముందుకు తీసుకెళ్లాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు. తన నాయకత్వంపై సందేహాలు వ్యక్తం చేస్తున్న నేతలను వదిలించుకునేందుకు ఎత్తుగడలు వేస్తున్నారు. అందులో భాగమే తాజా హెచ్చరికలని రాజకీయ పండితులు భావిస్తున్నారు.

# అన్ని కేసుల్లో పోసానికి బెయిల్ జైలు నుంచి విడుదలకు లైన్ క్లియర్

- మొదటి పేజీ తరువాయి

ఉందని తెలుస్తోంది. అయితే.. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో14 కేసులు నమోదైన క్రమంలో ఆయనను రిలీజ్ చేస్తారా లేక మళ్ళీ పీటీ వారెంట్ పై మరో జైలుకు తరలిస్తారా అన్నది తెలియాల్సి ఉంది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను ఉద్దేశించి అసభ్యకర వ్యాఖ్యలు చేసిన క్రమంలో పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఫిబ్రవరి 26న అన్నమయ్య జిల్లా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. కడప కోర్టు పోసానికి రిమాండ్ విధించటంతో రాజంపేట జైలుకు తరలించారు పోలీసులు. ఆ తర్వాత పీటీ వారెంట్ పై నరసరావుపేట, గుంటూరు, కర్నూలు.. ఇలా పలు జైళ్లకు తరలించారు పోలీసులు. మార్చి 5వ తేదీ నుంచి కర్నూలు జైలులో ఉన్న పోసానికి ఎట్టకేలకు ఇవాళ బెయిల్ మంజూరు చేసింది కోర్టు. పోసానికి బెయిల్ పిటిషన్‌ను ప్రభుత్వ న్యాయవాదులు తీవ్రంగా వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. పోసానిని మరింత విచారించాలని... అసభ్యకర వ్యాఖ్యల వెనుక ఎవరున్నారన్నది తెలియాలని.. కస్టడీకి ఇవ్వాలని పిటిషన్ వేశారు ప్రభుత్వం తరపు న్యాయవాదులు. సుదీర్ఘ విచారణ తర్వాత సోమవారం ( మార్చి 10 ) కస్టడీ పిటిషన్ ను డిస్మిస్ చేసిన కోర్టు.. ఇవాళ ( మార్చి 11 ) బెయిల్ మంజూరు చేసింది.. ఇకనైనా పోసాని జైలు నుంచి రిలీజ్ అవుతారా లేక ఈ ఎపిసోడ్ లో మరో ట్విస్ట్ చోటు చేసుకుంటుందా వేచి చూడాలి.

## సజ్జనార్‌పై సంచలన ఆరోపణలు చేస్తూ ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డికి ఆర్టీసీ కార్మికుల లేఖ

- మొదటి పేజీ తరువాయి

400 మంది ఆర్టీసీ కార్మికులు (సస్పెన్షన్‌కు గురైన) లేఖ రాశారు. ఈ లేఖలో సజ్జనార్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. సజ్జనార్ అనైతిక, అవినీతికి పాల్పడుతున్నారంటూ ప్రధాని, ముఖ్యమంత్రితో పాటు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, లోకాయుక్త, సెంట్రల్ విజిలెన్స్‌కు ఆర్టీసీ కార్మికులు 9 పేజీల లేఖను రాశారు.హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు కార్మికులు మాట్లాడారు. సజ్జనార్ చేసిన అనైతిక పనులతో పాటు అవినీతికి సంబంధించి ఈ తొమ్మిది పేజీల లేఖలో పేర్కొన్నట్లు తెలిపారు.చిన్న చిన్న పొరపాట్లకు తమను ఉద్యోగం నుండి తొలగించడం ద్వారా తమ కుటుంబాలను రోడ్డున పడేశారని సజ్జనార్‌పై కొంతమంది కార్మికులు ఆరోపణలు చేశారు.సజ్జనార్ మాత్రం పెద్ద పెద్ద స్కాంలు చేస్తూ ప్రశాంతంగా ఉన్నారని హన్మకొండ డిపోకు చెందిన ఓ మహిళా కండక్టర్ కంటతడి పెడుతూ ఆరోపణలు చేశారు. సజ్జనార్ గారు, మా వంటి చిన్న చిన్న ఉద్యోగులపై పగబట్టవద్దని, పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం ప్రయోగించవద్దని వ్యాఖ్యానించారు. తాము ప్రజల మధ్య ఉన్నప్పుడు చిన్నచిన్న పొరపాట్లు జరుగుతుంటాయని, వాటిని సరిదిద్దే స్థానంలో సజ్జనార్ ఉన్నారని ఆమె అన్నారు.

## అసెంబ్లీకి వెళ్లకపోతే జగన్ రాజీనామా చేయాలి

- మొదటి పేజీ తరువాయి

నారాయణ తన అభిప్రాయాలను వెల్లడించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్ విభజన (డీలిమిటేషన్) జరిగితే దక్షిణాదిలో కేవలం 14 సీట్లే పెరుగుతాయని.... అదే ఉత్తరాదిలో ఏకంగా 150 సీట్లు పెరుగుతాయని అన్నారు. కేంద్రం వైఖరి సరి కాదని... మరో ఐదేళ్లు ఇలాగే పాలిస్తే దేశం రెండుగా విడిపోతుందని స్పష్టం చేశారు.

## అదుపుతప్పిన బస్సు... నలుగురి మృతి

- మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో గాయపడిన మరొక వ్యక్తిని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, అతడి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదం జరిగిన విషయం తెలిసి వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పోస్ట్ మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# అమెరికాలో పాకిస్తాన్ రాయబారికి నో ఎంట్రీ!

- మొదటి పేజీ తరువాయి

గుర్తించడం వల్లనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే, అమెరికా దీనిపై ఇంకా స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు.పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఇషాక్ దార్ ఈ విషయంపై స్పందిస్తూ, లాస్ ఏంజెలెస్‌లోని కాన్సులేట్‌ను విచారణకు ఆదేశించారు. పూర్తి వివరాలు తెలుసుకునేందుకు వాగన్‌ను ఇస్లామాబాద్‌కు పిలిపించే అవకాశం ఉంది. వాగన్ గతంలో ఖాట్మండులోని పాకిస్థాన్ రాయబార కార్యాలయంలో సెకండ్ సెక్రటరీగా, లాస్ ఏంజెలెస్‌లోని పాకిస్థాన్ కాన్సులేట్‌లో డిప్యూటీ కాన్సుల్ జనరల్‌గా కూడా పనిచేశారు.

ఈ ఘటనకు దౌత్యపరమైన కారణాలు లేవని, గతంలో వాగన్ అమెరికాలో పనిచేసినప్పుడు వచ్చిన ఫిర్యాదుల వల్ల జరిగి ఉండవచ్చని పాకిస్థాన్ మీడియా వర్గాలు భావిస్తున్నాయి. త్వరలోనే పాకిస్థాన్‌పై అమెరికా కొత్త ప్రయాణ నిషేధం విధించే అవకాశం ఉందని అంతర్జాతీయ వార్తా సంస్థ రాయిటర్స్ గతవారం తెలిపింది.

## మారిషస్ అధ్యక్షుడికి పవిత్ర గంగాజలాన్ని కానుకగా ఇచ్చిన నరేంద్ర మోదీ

- మొదటి పేజీ తరువాయి

నరేంద్ర మోదీ ఆయనతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పవిత్ర జలంతో పాటు పలు బహుమతులను అందజేశారు. అనంతరం మారిషస్ అధ్యక్షుడు ఇచ్చిన విందులో పాల్గొన్నారు.అంతకుముందు, మారిషస్ ప్రధాని నవీన్ రామ్ గోలంతో నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. ఆ దేశ జాతిపిత సీవోసాగర్ రామ్ గోలం పేరు మీద ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను వారు సందర్శించారు. ఇరువురు ప్రధానులు గార్డెన్‌లో చెరొక మొక్క నాటారు. అమ్మ పేరిట మొక్క నాటినట్లు నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా వెల్లడించారు.

## నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదిలోనూ సీట్లు పెరుగుతాయి

- మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో రాజ్ నాథ్ సింగ్ స్పందించారు.

నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ప్రణాళికా బద్ధంగా కొనసాగుతుందని భావిస్తున్నానని కేంద్ర మంత్రి అన్నారు. అభ్యంతరాలు ఉంటే స్టాలిన్‌కు ఆ అంశాలను లేవనెత్తే స్వేచ్ఛ ఉందని ఆయన అన్నారు. సంబంధిత అధికారులు చర్చ జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందని అన్నారు. శాసన సభ లేదా లోక్ సభ ఏదైనా నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సీట్ల సంఖ్య పెరగడం సహజమే అన్నారు.

# మాట తప్పి మోసం చేయడం అంటే ఇదే మరి

- మొదటి పేజీ తరువాయి

మోసం చేయడం అంటే ఇదేనని, తమ గోడు వినిపించాలనుకున్న అంగన్వాడీలను ఎక్కడికక్కడ నిర్బంధించడం నిరంకుశత్వానికి నిదర్శనమని ఆమె విమర్శించారు. వారి గొంతు నొక్కి, ఆందోళనలను అణిచివేయడం కూటమి ప్రభుత్వ నియంతృత్వ చేష్టలకు పరాకాష్ఠ అని పేర్కొన్నారు. అంగన్వాడీల డిమాండ్లు పూర్తిగా న్యాయబద్ధమైనవని, వెంటనే వారిని పిలిచి ప్రభుత్వం చర్చలు జరపాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

**అంగన్వాడీల ప్రధాన డిమాండ్లు**

నెలకు గౌరవ వేతనం రూ.26 వేలు ఇవ్వాలి.

గ్రాట్యూటీ చెల్లింపు హామీని అమలు చేయాలి.

మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా పరిగణించాలి.

హెల్పర్ల పదోన్నతిపై నిర్దిష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలి.

పెండింగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.

విధి నిర్వహణలో అంగన్వాడీలు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగంతో పాటు మట్టి ఖర్చుల కింద రూ.20 వేలు ఇవ్వాలి.

వీటితో పాటు ఇతర 12 డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే దీనిపై ప్రకటన చేయాలని వైఎస్ షర్మిల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

## ఆడుకుందాం రండి...

- మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమాలు ప్రజాప్రతినిధులకు రిలీఫ్ కలిగించడంలో ఎంతో సహాయపడతాయని, అందుకే ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొనాలని ఎమ్మెల్యేలందరినీ కోరానని అయ్యన్న పాత్రుడు వెల్లడించారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఇతర మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించానని తెలిపారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతుల ప్రదానోత్సవం ఉంటుందని వివరించారు.

# పాకిస్థాన్ లో రైలును హైజాక్ చేశారు!

- మొదటి పేజీ తరువాయి

బందీలుగా పట్టుకుంది. ఈ క్రమంలో ఆరుగురు సైనికులను హతమార్చింది. 400 మంది ప్రయాణికులతో క్వెట్టా నుంచి పెషావర్ వెళుతున్న జఫ్ఫార్ ఎక్స్ ప్రెస్ రైలుపై బీఎల్ఏ మిలిటెంట్లు దాడి చేశారు. రైలులోని మొత్తం 9 బోగీలను తమ అధీనంలోకి తీసుకున్నారు. ఈ మేరకు రైలును హైజాక్ చేసినట్టు బీఎల్ఏ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ ఘటనకు తమదే పూర్తి బాధ్యత అని స్పష్టం చేసింది. పాక్ భద్రతా బలగాలు ఏవైనా చర్యలకు దిగితే బందీలందరినీ చంపేస్తామని హెచ్చరించింది. పాకిస్థాన్ లో బలూచిస్తాన్ విస్తీర్ణం పరంగా అతి పెద్ద రాష్ట్రంగా ఉంది. దేశంలోని 44 శాతం భూభాగం ఈ రాష్ట్ర పరిధిలోకే వస్తుంది. అయితే, దేశంలోనే అత్యంత తక్కువ జనాభా ఉన్న రాష్ట్రం ఇదే. ప్రపంచంలోనే అత్యంత పొడవైన డీప్ సీ పోర్టుల్లో ఒకటైన గ్వాదర్ పోర్టు బలూచిస్తాన్ లోనే ఉంది.

## డాలర్ డ్రీమ్స్.. డంకీ రూట్ లో భారతీయుడి మృతి

### ఏజెంట్ కు రూ.కోటి చెల్లించి కుటుంబంతో ప్రయాణం

### మధుమేహం కారణంగా మార్గమధ్యంలో అనారోగ్యంపాలై మృత్యువాత

### నికరగ్వాలో చిక్కుకున్న భార్యాబిడ్డలు

డాలర్ డ్రీమ్స్ తో అక్రమ మార్గంలో అమెరికాకు వెళ్లేందుకు ప్రయత్నించి మరో భారతీయుడు మృత్యువాత పడ్డారు. కుటుంబంతో పాటు డంకీ రూట్ లో ప్రయాణిస్తూ నికరగ్వాలో అనారోగ్యంపాలై చనిపోయాడు. ఆయన భార్యాపిల్లలు అక్కడే చిక్కుకుపోయారు. తాజాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటనలో చనిపోయింది గుజరాత్ కు చెందిన దిలీప్ పటేల్ గా అధికారులు గుర్తించారు.సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే కోరికతో ఓ ఏజెంట్‌ను సంప్రదించాడు. భార్యబిడ్డలతో అమెరికా చేర్చడానికి ఏజెంట్ రూ.కోటి డిమాండ్ చేయగా.. భూమిని అమ్మి డబ్బులు చెల్లించారని గ్రామస్థులు చెప్పారు. డబ్బులు అందుకున్న తర్వాత ఏజెంట్లు దిలిప్ కుటుంబాన్ని తొలుత దుబాయ్ కి, అక్కడి నుంచి నికరగ్వాకు తీసుకెళ్లారు.అక్కడి నుంచి డంకీ మార్గంలో అమెరికాలోకి ప్రవేశించే క్రమంలో దిలీప్ అనారోగ్యానికి గురయ్యాడు. మధుమేహంతో బాధపడుతున్న దిలీప్ కు సరైన మందులు దొరకకపోవడంతో పరిస్థితి విషమించి ప్రాణాలు కోల్పోయాడు. దిలీప్ మరణంతో ఆయన భార్యాబిడ్డలు నికరగ్వాలో చిక్కుకుపోయారు. విదేశాంగ శాఖ స్పందించి దిలీప్ మృతదేహాన్ని, ఆయన భార్యాబిడ్డలను గుజరాత్ కు తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## మంగళగిరి వాకర్స్ కు గుడ్ న్యూస్ చెప్పిన మంత్రి నారా లోకేశ్

**పెన్ పవర్ డెస్క్:** మంగళగిరి వాసులకు మంత్రి నారా లోకేశ్ శుభవార్త చెప్పారు. ఎకో పార్కులో ఉదయం నడకకు వచ్చే వాకర్లకు ఇక ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఎన్నికల సమయంలో వాకర్స్ మిత్రులకు ఇచ్చిన హామీ మేరకు, ఎకో పార్కులో ప్రవేశ రుసుం ఎత్తివేస్తున్నట్టు నారా లోకేశ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ఆయన సోషల్ మీడియా ద్వారా తెలియజేశారు.

"ఎకో పార్కులో ప్రవేశ రుసుము తొలగించాల్సిందిగా వాకర్స్ మిత్రులు ఎన్నికల సమయంలో నన్ను కోరగా, మాట ఇచ్చాను. ఈ విషయమై ఇటీవల అటవీ అధికారులతో మాట్లాడాను. అయితే ఫారెస్టు శాఖ పార్కుల్లో రుసుం వసూలు కేవలం నిర్వహణ కోసమేనని, రాష్ట్ర వ్యాప్త పాలసీలో భాగమైనందున తొలగించడం వీలుకాదని చెప్పారు. అయితే, వాకర్స్ మిత్రులకు ఇచ్చిన మాటకు కట్టుబడి మంగళగిరి ఎకో పార్కులో మార్నింగ్ వాకర్స్ ద్వారా ఏటా లభించే రూ.5 లక్షల రూపాయలను నా వ్యక్తిగత నిధుల నుంచి చెల్లించాను. ఇకపై మంగళగిరి ప్రాంత వాసులు ఎటువంటి రుసుం లేకుండా ఉదయం 6 నుంచి 9 గంటల వరకు ఎకో పార్కులో నడక సాగించవచ్చు" అని తెలిపారు.

పెన్ పవర్ ప్రకాశం



# ఏమిటి ..మా సమస్య తీర్చలేరా..!



ఓవర్ హెడ్ ట్యాంక్ నుండి లీకేజ్ వాటర్.
వాటర్ ట్యాంకుల నిర్వహణ
అస్తవ్యస్తమంటున్న స్థానికులు.
వృధా నీరు అంగన్వాడి కేంద్రం
చుట్టూ స్థానిక గృహాల చుట్టూ
చేరుతున్నాయి.
స్వచ్ఛభారత్ ఎక్కడ శుభ్రత
పరిశుభ్రత ఎక్కడ.
అధికారులు
ఏం చేస్తున్నట్లు.



**పెన్ పవర్, కంభం మార్చి 11:**

ఓవర్ హెడ్ ట్యాంక్ లో నుంచి ఇళ్లలోకి సరఫరా అయ్యే నీరు సురక్షితమేనా.? ఆలనా పాలన లేక ట్యాంక్ నుంచి వచ్చే వృధా నీరు చుట్టుపక్కల లీకేజీ కావడంతో మురికి నీరుగా మారి ఆ ప్రాంత ప్రజల అష్ట కష్టాలు పడుతున్నారు. వాటర్ ట్యాంక్ సమీపంలో అంగన్వాడి కేంద్రం పరిసర నివాస గృహాలు ఉన్నాయి కాలు పెట్టాలంటే చిన్నపిల్లల నుండి పెద్దల వరకు భయపడుతున్నారు. సార్ మా మొర ఆలకించండి ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదు. కంభం అర్బన్ కాలనీ నీటి సరఫరా చేసే ఓవర్ హెడ్ ట్యాంక్ సమీపంలో మురికి మయంగా మారిపోయింది. సమీప కుటుంబాల వారు అల్లాడిపోతున్నారు. స్వచ్ఛభారత్ అంటున్నారు ఎక్కడ! అని ప్రశ్నిస్తున్నారు. అంగన్వాడి కేంద్రానికి నిత్యం చిన్నపిల్లల నుండి గర్భిణీ స్త్రీలు వెళ్లాల్సింది చుట్టూ బురదమయం కావడంతో కేంద్రంలోకి కాలు పెట్టాలంటే భయపడుతున్నారు. ఇది అలా ఉంటే సమీప కుటుంబాల వారి సైతం మురికి నీటితో దుర్వాసన వచ్చి చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలిసినవారు అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ ప్రయోజనం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. నిర్వహణ లోపంతో ఆ ప్రాంత వాసులు ఇబ్బందులు పడుతున్నారు. కారణం ఎవరు? ఎందుకలా జరుగుతుంది పరిసరాల శుభ్రత అన్నారు పాటించకపోవడం ఇబ్బందికరంగా మారింది. క్రమం తప్పకుండా వాటర్ ట్యాంకులను శుభ్రం చేయాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు .దీంతో ట్యాంకుల నిర్వహణ లోపం స్పష్టంగా కనపడుతుంది .మురుగనీటి వలన ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పంచాయితీ అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ చుట్టూ చేరిన మురికి నీరు శుభ్రం చేయడమే కాక సమీప గృహాలకు ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులపైనే ఉన్నది. అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూద్దాం.

సర్వేల కారణంగా గ్రామ
సచివాలయాలకు దూరంగా ఉంటున్న సిబ్బంది.
సిబ్బంది కనిపించకపోవడంతో
నిరాశగా వెను తిరుగుతున్న ప్రజలు.
సర్వేల నిర్వహణలో ప్రజల నుంచి ఎదురవుతున్న
బెదిరింపులు, అవమానాలు ,చీదరింపులు.
ఓటిపి ఎందుకు చెప్పాలంటూ యక్ష ప్రశ్నలు వేస్తున్న ప్రజలు.
ఇంటింటికి వెళుతున్నందువల్ల తమపై చులకన భావం ప్రదర్శిస్తున్నారంటూ ఉద్యోగుల ఆవేదన
సర్వేలపై ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ముందస్తు
విస్తృత ప్రచారం సాగించటం శ్రేయస్కరం.



# వరుస సర్వేల నిర్వహణతో సతమతమవుతున్న గ్రామ సచివాలయ సిబ్బంది

కొమరోలు పెన్ పవర్ మార్చి 11

రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, కొత్త పథకాలు అమలు చేయాలని మంచి ఆలోచనతో అమలు చేస్తున్న పలు సర్వేల నిర్వహణ లో ప్రజల నుంచి ఆశించినంత మేర సహకారం లభించకపోవడంతో గ్రామ సచివాలయాల సిబ్బంది సతమతమవుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఆరు మాసాలుగా అనేక సర్వేలను ప్రవేశపెట్టి ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారం సేకరించాలని నిర్ణయించింది. అందిన సమాచారం ఆధారంగా అర్హులైన పేదలందరికీ మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఆశయం .గతంలో గ్రామ వాలంటీర్లు ప్రభుత్వ నిర్దేశించిన సర్వేలను చేసేవారు .అయితే కూటమి ప్రభుత్వ అధికారులకు వచ్చిన తర్వాత గ్రామ వాలంటీర్ల ను తొలగించడంతో వాలంటీర్లు చేయవలసిన సర్వేల బాధ్యత గ్రామ సచివాలయ సిబ్బందిపై పడింది. అయితే గ్రామ సచివాలయ సిబ్బంది ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేలను నిర్వహిస్తున్నారు. వరుస సర్వేలు చేయవలసిన రావడంతో ఉద్యోగులు గ్రామ సచివాలయాలకు సక్రమంగా హాజరు కాలేక గ్రామ సచివాలయాలకు వివిధ అవసరాల నిమిత్తం వస్తున్నా ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది పిఫోర్ సర్వే, మ్యాపింగ్ మిస్సింగ్ సిటిజన్ సర్వే, వర్క్ ఫ్రం హోం ,హౌస్ హోల్డ్ జియో కోఆర్డినేట్, ఎంప్లాయిస్ మిస్సింగ్ హౌస్ హోల్డ్ సర్వే, ఎన్పీసీఐ, నాన్ రెసిడెన్షియల్ ఆఫ్ ఏపీ ,చిల్డ్రన్ వితౌట్ ఆధార్ ,ఈ కేవైసీ ట్యాక్స్ సర్వే ,ఎం ఎస్ ఎం ఈ సర్వే తోపాటు నీటి కొళాయిలు, తదితర వాటిపై అన్ని రకాల సర్వేలు నిర్వహించాలని ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు చేశారు. దీనితో మండల స్థాయి అధికారులు గ్రామ సచివాలయాల సిబ్బందికి సర్వే నిర్వహించే బాధ్యత అప్పగించారు. ఒకవైపు సర్వేలు చేస్తూ, మరోవైపు గ్రామ సచివాలయాల బాధ్యత నిర్వహించవలసిన రావడంతో తాము తీవ్ర మానసిక ,శారీరక ఆందోళనకు గురికావాల్సి వస్తుందని సచివాలయ ఉద్యోగులు వాపోతున్నారు .ప్రభుత్వ ఆదేశాల మేరకు సర్వేల నిర్వహణకు ఇంటింటికి వెళుతున్న తమకు ప్రజల నుంచి బెదిరింపులు, అవమానాలు, చీదరింపులు ఎదురవుతున్నట్లుగా వారు చెబుతున్నారు .వర్క్ ఫ్రం హోం సర్వే కొరకు దూర ప్రాంతాల్లో ఉన్న కుటుంబ సభ్యుల వివరాలు కూడా సేకరించవలసి ఉన్నది. ఇందుకు ఓటీపీ తప్పనిసరి చేశారు. అందుకోసం గ్రామ సచివాలయ ఉద్యోగులు దూర ప్రాంతాల్లో ఉన్న వారి నెంబర్ కు ఫోన్ చేసి ఓటిపి చెప్పమని కోరగా ,మేము ఎందుకు చెప్పాలి? , అసలు మీరు ఎవరు? గ్రామ సచివాలయాల ఉద్యోగి అని మాకు ఎలా తెలుస్తుంది? ఇప్పటికే సైబర్ నేరాలు అధికంగా జరుగుతున్నాయి కదా మా అకౌంట్లో డబ్బు గల్లంతయితే మీరు బాధ్యత వహిస్తారా అంటూ యక్ష ప్రశ్నలు వేస్తూ ఇబ్బందులు పెడుతున్నట్లుగా గ్రామ సచివాలయం సిబ్బంది చెబుతున్నారు. మరికొందరు వారి ఇంటిలోని ఫ్రిడ్జ్ ,టీవీ, ఏసి ,టూ వీలర్, ఫోర్ వీలర్ తదితర వాటి వివరాలు తెలియజేయాలని కోరగా మా ఇంట్లో ఉన్నది ఒక్కటే అదే రాసుకొని వెళ్ళు .అంతేగాని నువ్వు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ఇష్టముంటే రాసుకో లేకుంటే పో, అసలు మీ సర్వేలతో మాకేంటి ప్రయోజనం అంటూ కొందరు అవమానకరంగా మాట్లాడుతున్నారని, కనీస మహిళా ఉద్యోగులనే గౌరవం కూడా లేకుండా కొందరు యక్ష ప్రశ్నలు వేస్తున్నారని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరికొందరు నేనెవరో తెలుసా? తెలిసే మాట్లాడుతున్నావా? ఎప్పటినుంచి ఉద్యోగం చేస్తున్నావు? ఉద్యోగం చేయాలని లేదా ?ప్రశ్నలు వేసేముందు ఎదుటి వారు ఎవరో తెలుసుకొని మాట్లాడాలి అంటూ బెదిరింపులకు దిగుతున్నారని మరికొందరు ఉద్యోగులు విచారం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సచివాలయ పని సమయంలోనే కాకుండా ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు అలాగే సాయంత్రం ఐదు గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కూడా తాము ఇంటింటికి తిరుగుతూ సర్వేలు చేస్తున్నప్పటికీ ప్రజల నుంచి సరైన సహకారం లేకపోవడంతో తాము తీవ్ర ఇబ్బందులకు ఆవేదనకు గురవుతున్నామని సచివాలయ సిబ్బంది చెబుతున్నారు .ఇదిలా ఉండగా ఉదయం 10:30 గంటలకు గ్రామ సచివాలయానికి చేరుకొని ఫేస్ యాప్ వేసి రిజిస్టర్లో లో సంతకం చేసి సిబ్బంది సర్వేల నిర్వహణకు వెళ్లాలని అధికారులకు ఆదేశిస్తున్నట్లుగా సిబ్బంది చెబుతున్నారు. వారి ఆదేశాల మేరకు తాము సర్వేల కొరకు వెళ్ళవలసి వస్తున్నదని ఆ సమయంలో సమయంలో తాము గ్రామ సచివాలయాలలో లేకపోవడంతో సచివాలయాలకు వస్తున్న ప్రజలు తమకు ఫోన్లు చేసి ప్రశ్నిస్తున్నారని ,అయితే తాము ఇచ్చే సమాధానాలతో వారు సంతృప్తి చెందక, గ్రామ సచివాలయాలకు తాళాలు వేసి వెళ్ళండి అంటూ వెటకారంగా మాట్లాడుతున్నారని పలువురు మహిళా ఉద్యోగులు చెబుతున్నారు. మొన్నటి వరకు గ్రామ సచివాలయాల్లో సిబ్బంది కనిపించక ఖాళీ కుర్చీ కనిపిస్తే ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రశ్నించే వారని, అయితే ప్రస్తుతం గ్రామ సచివాలయాల్లో ఒకరిద్దరూ ఉద్యోగులు కనిపిస్తే ఏంటి మీరు సర్వేలకు వెళ్లలేదా ఇలా కుర్చీల్లో కూర్చుంటే సర్వేలు ఎలా అవుతాయి అంటూ వెటకారం ప్రదర్శిస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. తాము ప్రభుత్వ నియమ నిబంధనలు ఆదేశాల మేరకు విధులు నిర్వహించడం తమ బాధ్యత అని అయితే సర్వేల కారణంగా ప్రజల నుంచి ఎదురవుతున్న విమర్శలు ,ప్రశ్నలు, బెదిరింపులు, వెటకారాలు, చీదరింపులకు తాము తీవ్ర మానసిక ఆందోళన గురవుతున్నామని పలువురు గ్రామ సచివాలయాల సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సమస్యలు ఎదుర్కొంటూ సర్వేలు చేస్తున్నప్పటికీ అధికారుల సర్వేల త్వరగా ముగించాలని ఒత్తిడి చేస్తున్నారని వారు చెబుతున్నారు. కొందరు సచివాలయాల ఉద్యోగులు వారి ,విధులకు సంబంధించిన క్షేత్ర పర్యటన చేస్తూ ప్రజలకు సేవలు సౌకర్యాలు కల్పించవలసి ఉన్నదని, అయితే సర్వేల కారణంగా ద్విపాత్రాభినయం చేయలేక అటు అధికారుల మందలింపులకు ఇటు ప్రజల విమర్శలకు గురికావాల్సి వస్తుందని పలువురు చెబుతున్నారు. ప్రభుత్వము అమలు చేస్తున్న సర్వేల వలన ప్రజలు కలిగే ప్రయోజనాలపై ముందస్తుగా విస్తృత ప్రచారం చేయగలిగితే ,ప్రజలు సర్వేలపై సంతృప్తి వ్యక్తం చేసి తమకు సహకరిస్తూ వారి సమాచారాన్ని అందించగలరని కొందరు సచివాలయ ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయం మంచిదే అయినప్పటికీ ,ప్రభుత్వం అమలు చేస్తున్న సర్వేలపై ప్రజలకు సరైన అవగాహన లేకపోవడం వల్లనే ప్రజల నుంచి ఆశించినంత మేర సహకారం లభించడం లేదని, దీనితో సర్వేల నిర్వహణలో కాలయాపన జరుగుతూ, ఇబ్బందులు పడుతున్నామని వారు చెబుతున్నారు కావున టీవీలు, కరపత్రాలు పత్రికా ప్రకటనలు ,వాట్సాప్ ల ద్వారా సర్వేలపై కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


### పోస్టర్ ఆవిష్కరణ చేసిన బుర్రా



**కందుకూరు పెన్ పవర్ మార్చి 11**

యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాజీ శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన “యువత పోరు” అనే కార్యక్రమం కందుకూరు పార్టీ కార్యాలయంలో ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ నెల 12 తేదీన నెల్లూరు లో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించనున్నారు. అందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ సీనియర్ నాయకులు బద్దెల మాలకొండా రెడ్డి మృతి



**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 11**

లక్ష్మక్కపల్లి గ్రామ వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు (డీలర్) బద్దెల మాలకొండా రెడ్డి (85) మంగళవారం సాయంత్రం 4:45 నిమిషాలకు మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మాలకొండా రెడ్డి కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఇటీవల వారం రోజుల క్రితం వైద్యం కోసం బెంగుళూరులోని (ఎస్టీ జాన్) హాస్పిటల్ లో చేర్పించారు. మంగళవారం సాయంత్రం 4 :45 నిమిషాలకు చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియలు నిమిత్తం ఆయన మృతదేహాన్ని సొంత గ్రామమైన లక్ష్మక్కపల్లి గ్రామానికి తీసుకొస్తున్నట్లు తెలిపారు. మాలకొండా రెడ్డి మరణవార్త విన్న కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.

# విశిష్ట సంఖ్యతో వ్యవసాయం సులభతరం



**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 11**

విశిష్ట సంఖ్య (యూనిక్ నెంబర్) తో వ్యవసాయం సులభతరం అని వ్యవసాయశాఖాధికారి పుల్లయ్య అన్నారు. మంగళవారం చిన్న వరి మడుగు గ్రామంలో ఈ పంట గ్రామ సభ మరియు సామాజిక తనిఖీ నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రబి కాలంలో పంట చేసిన ప్రతి ఒక్క రైతు ఈ పంట నమోదు చేసుకున్నట్లయితే ప్రతి ఒక్కరూ ఆయ రైతు పేర్లు ఉందో లేదో చూసుకోవారని తెలిపారు. ఏమైనా తప్పులుంటే చేర్పులు మార్పులకు గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేస్తే వాటిని ఈనెల 19 లోపు సవరిస్తారని అన్నారు. అదేవిధంగా వ్యవసాయ పనిముట్లు కావలసిన రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ ,టాక్టర్ వస్తువులు కావలసిన రైతులకి బండిఆర్ సి ఇచ్చిన ఎడల ఒక రైతుకు ఒక వస్తువును ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 11**

గిద్దలూరు రైల్వే రక్షక దళం ఇన్స్పెక్టర్ ఈ. నాగభూషణ ఆదేశాల మేరకు గిద్దలూరు మండలంలోని కృష్ణం శెట్టి పల్లె , చుట్టుపక్కల గ్రామ ప్రజలకు, పశువుల కాపరులకు రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ సబ్ ఇన్స్పెక్టర్ కే. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ రైలు పట్టాల వెంబడి పశువులను మేతకు ఎవ్వరూ తోలుకొని వెళ్లవద్దని, మీరు పశువులను రైలు పట్టాల వెంబడి మేతకు తీసుకెళ్లినప్పుడు నోరులేని మూగ జీవాలు ప్రమాదానికి గురై చనిపోతుంటాయని దీనివల్ల మీకు నష్టం జరుగుతుందన్నారు రైలు కానీ గూడ్స్ కానీ వెళ్లేటప్పుడు మూగజీవాలు వాటి కిందపడి రైలుకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉంటుందని దీనివల్ల భారీగా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగే అవకాశం ఉంటుందని, ఎవ్వరూ పశువులను మేతకు రైలు పట్టాల వెంబడి కానీ రైలు వెళ్ళు ప్రాంతానికి దగ్గరగా గాని తీసుకొని వెళ్లకుండా దూరంగా పశువులను మేతకు తీసుకొని వెళ్లాలని కోరారు. ఒకవేళ ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి ప్రవర్తిస్తే వారిపైన చట్టపరమైన చర్యలను తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ కానిస్టేబుల్ ఎస్. శేషయ్య పశువుల కాపరులు, రైతులు, చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 800 పశువులులకు వ్యాధినిరోధక మందులు

## కొమరోలు మండలంలో గత రెండు రోజులుగా సాగుతున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాలు

## కొమరోలు ఇన్చార్జి పశు వైద్యాధికారి వినోద్ కుమార్ ఆదేశాలతో పశువులకు వ్యాక్సినేషన్ చేస్తున్న పశు వైద్య సిబ్బంది







**కొమరోలు పెన్ పవర్ మార్చి 11**

కొమరోలు ఇన్చార్జి పశువైద్యాధికారి వినోద్ కుమార్ ఆదేశాలతో గత రెండు రోజులుగా కొమరోలు పశు వైద్యశాల సిబ్బంది, గ్రామ సచివాలయాల పశు సమర్ధక శాఖ సహాయకులు గ్రామాలలో పర్యటిస్తూ వ్యాధులతో బాధపడుతున్న పశువులకు మందులు వేస్తున్నారు.వాటితో పాటు వ్యాధి నిరోధక టీకాలు కూడా వేస్తూ పశు పోషకులను ఆదుకుంటున్నారు. కొమరోలు మండలం బ్రాహ్మణపల్లి, పాములరు పల్లి గ్రామాలలో సోమవారం నిర్వహించిన పశువుల వ్యాక్సినేషన్ కార్యక్రమంలో 300 పశువులకు నోరు, కాళ్లు లకు సంబంధించిన వ్యాధులకు వ్యాక్సినేషన్ వేశామని కొమరోలు లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి నాగార్జున తెలిపారు.అంతేకాక పశువులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 50% రాయితీ పథకం గురించి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. కాగా మంగళవారం మండలంలోని మలికే పల్లె, చింతలపల్లి గ్రామాలలో పర్యటించిన పశు వైద్య సిబ్బంది దాదాపు 500 పశువులకు వ్యాక్సినేషన్ వేశారు .పశు వైద్య సిబ్బంది గ్రామాలలో పర్యటిస్తూ పశువులకు వైద్య సేవలు అందిస్తున్నందువల్ల పశుపోషకులు సంతోషం వ్యక్తం చేస్తూ తమ పశువులకు వ్యాక్సినేషన్ చేయించేందుకు ఉత్సాహం చూపుతున్నారు. సోమ, మంగళవారాల్లో నిర్వహించిన కార్యక్రమాలలో కొమరోలు పశువైద్యశాల లైవ్ స్టాక్ అసిస్టెంట్ పి నాగార్జున, పశుసంవర్ధక శాఖ సహాయకులు కొండారెడ్డి ,చాణిక్య, కరిష్మా ,నీలిమ తో పాటు గోపాలమిత్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైయస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్న బుర్రా మధుసూదన్ యాదవ్

## వైసీపీ శ్రేణులకు పిలుపు -వైసీపీ గుడ్లూరు కమిటీ సభ్యుల ఎన్నిక






**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 11:**

నేడు గుడ్లూరులో జరుగు వైయస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కందుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొననున్నారని మండల వైసీపీ పార్టీ కార్యాలయం మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేసింది. దీనిలో భాగంగా ఉదయం తొమ్మిది గంటల ముప్పై నిమిషాలకు బుర్రా మధుసూదన్ ఆధ్వర్యంలో గుడ్లూరులోని పోలీస్ స్టేషన్ ఎదురు గల వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైసీపీ జెండా ఆవిష్కరణ మరియు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగునన్నారు. అనంతరం గుడ్లూరు మండలం వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ సభ్యులను నియామకం జరుగునని అన్నారు. కావున మండలంలోని ఎంపీపీ, వైస్-ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలోని వివిధ హోదాలోఉన్న నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ సమావేశంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైసీపీ గుడ్లూరు మండల కార్యాలయం తెలియజేసింది.

# కలవల్ల గ్రామంలో పొలం పిలుస్తోంది





**వలేటివారిపాలెం పెన్ పవర్ మార్చి 11**

కలవల్ల గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయాధికారి ఎం. హేమంత్ భరత్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది . ఈ కార్యక్రమానికి సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పి అనసూయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం సహకారంతో ప్రతి రైతుకి ఒక ప్రత్యేక విశిష్ట సంఖ్య(యూనిక్ నెంబర్)ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని సులభతరం చేయవచ్చు అన్నారు. పారదర్శకంగా సేవలను అందించడం కోసం రైతు ప్రత్యేక విశిష్ట సంఖ్య (యూనిక్ నెంబర్)నమోదు కార్యక్రమం అని తెలియజేసారు. రైతులు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించి రైతు ఆధార కార్డు,పట్టాదారు పాసు పుస్తకాలు, మొబైల్ నెంబర్ తీసుకొని ప్రత్యేక పోర్టల్ లో అన్ని వివరాలు నమోదు చేసుకోవాలని కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా వచ్చే వివిధ రకాల పథకాలు,రాయితీలు, పి ఎం కిసాన్,అన్నదాత సుఖీభవ, యంత్ర పరికరాలు, పంటల బీమా, పెట్టుబడి రాయితీలు, తదితర పథకాలను సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి శనగ పంట పొలాలను పరిశీలించారు. పశు సంవర్ధక సహాయకులు మాట్లాడుతూ గేదెలు ఉన్న ప్రతి రైతు కూడా పశు బీమా చేయించుకోవాలని అన్నారు. ఒక గేదకు 30 వేల రూపాయలు ఇన్సూరెన్స్ కు ప్రీమియం 1920 రూపాయలు చెల్లించి చేసుకోవాలి అన్నారు. ప్రభుత్వం సబ్సిడీ 1,536 రూపాయలు. రైతు చెల్లించాల్సింది 398 మాత్రమేనని చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని పశు బీమా కొరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి శ్రీకాంత్ రెడ్డి మరియు పశుసంవర్ధక సహాయకులు రఫిక్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రైతులు నిలువ చేసిన ధాన్యాన్ని ముఖ్యంగా క్రిమి కీటకాలు ఆశించి నష్టపరుస్తున్నాయి

### *10శాతం నిలువల్లో తగిన జాగ్రత్తలు పాటించటం లేదు*

### *ఆహార ధాన్యాన్ని నిలవ చేసినప్పుడు ముక్కుపురుగు, తొట్టుపురుగు, పుచ్చుఆశించి నష్ట పరుస్తాయి*

### *వెదురు పంటవేసుకోవడానికి ప్రభుత్వం సబ్సీడీ*




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 11**

గిద్దలూరు మండలంలో తంబళ్లపల్లి , పొదలకొండపల్లి గ్రామాల్లో మండల వ్యవసాయాధికారి విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో "పొలం పిలుస్తోంది" కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ "ధాన్యం నిల్వ లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు " గురించి వివరించారు. మనదేశంలో పండించిన ఆహార ధాన్యాలలో సుమారు 10 శాతం నిల్వలో సరైన జాగ్రత్తలు లేకపోవడం వలన నష్టపోతున్నారని. రైతులు నిలువ చేసిన ధాన్యాన్ని ముఖ్యంగా క్రిమి కీటకాలు ఆశించి నష్టపరుస్తున్నాయన్నారు. ఆహార ధాన్యాన్ని నిలవ చేసినప్పుడు ముక్కుపురుగు, తొట్టు పురుగు, పుచ్చు పురుగు మొదలైనవి ఆశించి నష్ట పరుస్తాయన్నారు రైతులు ఆహార ధాన్యాన్ని నిలవ చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నూర్చిన ధాన్యంలో 17 - 18శాతం తేమ ఉంటుంది వీటిని అలాగే నిల్వ ఉంచితే ముక్కు వాసన వస్తుందని రంగు మారి తర్వాత పురుగు పడుతుంది. అందువల్ల ధాన్యాన్ని 10- 12 శాతం తేమ ఉండే వరకు ఆరబెట్టి నిలబెట్టుకోవాలన్నారు. గోదాములలో గోడలకు, నేల మీద పగుళ్లు, రంధ్రాలు ఉంటే సిమెంట్ తో పూడ్చి వేయాలి. ధాన్యం లో దుమ్ము, దూళి లేకుండా చేయాలి. ధాన్యం నిలవకు ఉపయోగించు గోన సంచులు కొత్తవి అయి ఉండాలి చిరుగులు, పురుగులు లేనివై ఉండాలన్నారు. ధాన్యాన్ని బస్తాలలో నిలువ చేయనప్పుడు గోడలకు దూరంగా ఎత్తైన బల్లపై నిలవ చేయాలని. వేప గింజల పొడిని ఉపయోగించి వరి, శనగలు,కందులు మొదలగు వాటిని కీటకాల బారి నుండి రక్షించుకోవచ్చు అన్నారు.ఒక పాలు వేపగింజల పొడిని 100 పాళ్ళ ధాన్యాన్ని కలపాలని. వేపగింజలు కాకుండా మిరియాలు, పుదీనా ఆకు, కొత్తిమీర ఆకులు పొడి, యూకలిప్టస్ ఆకులు పొడిని వాడొచ్చు అని రైతులకి సూచించారు. ఉద్యానవన శాఖ అధికారి విష్ణు ప్రియ మాట్లాడుతూ వివిధ రకాల పథకాల గురించి వివరించి, ప్రస్తుతం వెదురు పంట వేసుకోవడానికి కూడా ప్రభుత్వం నుంచి సబ్సిడీ లభిస్తుందని తెలియజేశారు. గ్రామ సభ అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ఫార్మర్ రిజిస్ట్రీ యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక వ్యవసాయాధికారి మహబూబ్ బాషా,వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస రెడ్డి,గ్రామ వ్యవసాయ సహాయకులు నాగలక్ష్మి, పట్టు పరిశ్రమ టెక్నికల్ అసిస్టెంట్ రఘు, రైతులు పాల్గొన్నారు.



## రంగాపురం, యాచవరం గ్రామాల్లో రబీ పంటపై

# ముసాయిదా జాబితా పై గ్రామసభ









**అర్ధవీడు, పెన్ పవర్, మార్చి 11**

మండలంలోని రంగాపురం యాచవరం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి ఎస్కే మహమ్మద్ ఆధ్వర్యంలో ఈ పంట రబీ 2024- 25 ముసాయిదా జాబితా పై మంగళవారం గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఈ పంట జాబితాలను ప్రదర్శించి గ్రామసభలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో పంట నమోదు చేసుకున్న రైతుల వివరాలను చదివి వినిపించడం జరుగుతుందని జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే 19వ తారీఖు లోపు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు రాత పూర్వకంగా తెలియజేయాలని తెలియజేయడం జరిగింది. రంగాపురం గ్రామంలో ఈ పంట ముసాయిదా జాబితాను చదివి వినిపించడం జరిగింది. రైతులు విస్తీర్ణం సర్వేనెంబరు వంటి వంటి వివరాలు, చూసుకొని ఏదైనా మార్పులు ఉన్నట్లయితే సరి చేసుకోవాలని తెలియ జేయడం జరిగినది. తర్వాత పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా పంటలను పరిశీలించి ప్రభుత్వ సూచనలు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హెచ్ ఇ ఓ శేషగిరి, ఎంపీఈఓ కవిత, రైతులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తాల కోసం ఎదురుచూపు

**నరాల సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంచానికి పరిమితమై ఉన్న కంకర వాని పల్లె గ్రామానికి చెందిన మట్టి మల్ల సుజాత.**

**ప్రమాదవశాత్తు కాలు విరిగి వికలాంగునిగా కాలం వెళ్లదీస్తున్న సుజాత భర్త కాశయ్య .**

**ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న కాశయ్య కుటుంబం.**

**ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని దాతులకు విజ్ఞప్తి చేస్తున్న కాశయ్య.**



**కొమరోలు పెన్ పవర్ మార్చి 11**

భార్య సుజాత తీవ్ర అనారోగ్యం తో మంచానికి పరిమితమై ఉండగా, కుటుంబాన్ని పోషించవలసిన భర్త కాశయ్య ప్రమాదవశాత్తు కింద పడి కాలు విరిగి నిస్సాయ స్థితిలో ఉన్నాడు .దీనితో కాశయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నది. కొమరోలు మండలం కంకర వాని పల్లె గ్రామానికి చెందిన మట్టి మల్ల కాశయ్య భార్య సుజాత నరాల సంబంధిత వ్యాధితో గత ఎనిమిది సంవత్సరాలుగా బాధపడుతున్నది. ఇక భర్త కాశయ్య బేల్దారిగా పనిచేస్తూ ప్రమాదవశాత్తు జారిపడి కాలు విరిగింది. దీనితో కాశయ్య కూడా నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. దీనితో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, గత రెండు సంవత్సరాలుగా మంచానికే పరిమితమై ఉన్న భార్యకు వైద్యం చేయించలేక, ఇద్దరు కుమారులను చదివించుకుంటూ కుటుంబాన్ని పోషించుకోలేక కాశయ్య ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. కావున తన కుటుంబానికి ప్రభుత్వ పెన్షన్ మంజూరు చేయాలని, అంతేగాక దాతలు ఉదారంగా ఆర్థిక సహాయం అందజేసి తన కుటుంబాన్ని ఆదుకోవాలని కాశయ్య కోరుతున్నారు.

## రైతుల సమస్యలు తీర్చడానికే పొలం పిలుస్తుంది కార్యక్రమం



**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 11**

రెగుమానిపల్లి మరియు వెలిగండ్ల గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముందుగా రైతు సేవా కేంద్రాలలో రైతలకు సమావేశం నిర్వహించి రబీ 2024-2025 సీజన్ కి సంబంధించి పంట నమోదు చేయడం జరిగిందని తెలియచేశారు. ఈ పంట నమోదుకు సంబంధించి రైతుల జాబితా పరిశీలించినట్లు తెలిపారు.పంట నమోదులో ఏవైనా తప్పులు ఉంటే సరిచేసుకోవచ్చని రైతులందరికి తెలియచేసారు. ఈ పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు ఈకెవైసి పూర్తి చేసి ఉండాలన్నారు.పంటల బీమా వర్తించాలంటే తప్పక ఈకెవైసి చేయించుకోవాలన్నారు.గ్రామాలలో రైతులందరూ తమ ఆధార్ కార్డు,పొలం పాస్ బుక్ తీసుకొని దగ్గరలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి విశిష్ఠ గుర్తింపు సంఖ్య తప్పక నమోదు చేయించుకోవాలని సూచించారు.

## గంధర్వ గిరిజన కాలనీకి స్మశానం ఏర్పాటు చేయాలి

### సీపీఎం ప్రజా చైతన్య యాత్ర డిమాండ్



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి11:**

సీపీఎం ప్రజా చైతన్య యాత్రలలో భాగంగా గుడ్లూరు మండల కేంద్రములోని గంధర్వ గిరిజన కాలనీలో స్మశాన స్థల సమస్యను పరిష్కారం చేయాలని సీపీఎం గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని మంగళవారం డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా చైతన్య యాత్ర బృందం ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గిరిజనులు మాట్లాడుతూ మాకు ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు, స్మశాన స్థలం, సైడ్ కాలువలు లేక అనేక ఇబ్బందులకు పడుతున్నామని, ఎవరు కూడా మా సమస్యను పరిష్కారం చేయలేదని, మీరైనా మా సమస్య పరిష్కారం చేయాలని సిపిఎం బృందానికి తెలియజేశారని వెంకటేశ్వర్లు తెలిపారు. ఎన్నో సంవత్సరాల నుంచి ఆధార్ కార్డులు లేని కారణంగా, ప్రభుత్వ పథకాలు మాకు అమలు కావట్లేదని, ఇటీవల సిపిఎం చొరవతో, గుడ్లూరు ఎంపీడీవో, తహశీల్దార్ ఆధార్ కార్డుల కోసం కృషి చేస్తున్నారని, వారికి మేము రుణపడి ఉంటామని గిరిజనులు తెలిపారు. మనిషి చనిపోతే, దహనం చేయడానికి ఆరు అడుగుల స్థలం కూడా లేని పరిస్థితి కాలనీవాసులకు ఏర్పడిందని, ఇళ్ల స్థలాలు లేక ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాలు కాపురం ఉంటున్నారని, వెంటనే స్మశాన స్థలం, ఇండ్ల స్థలాలు మంజూరు చేసి గిరిజనులను ఆదుకోవాలని సిపిఎం ప్రతినిధి బృందం కోరింది. ఈ కార్యక్రమంలో కొట్టే వెంకయ్య, సుంకర విజయలక్ష్మి, కాలనీ గిరిజనులు, పొట్లూరి తిరుమలరావు, చలంచర్ల రంగయ్య, పొట్లూరి మల్లికార్జున, మహిళలు, అనూష, లావణ్య, కోటమ్మ, తులసి, కోటేశ్వరమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# టిడ్కో ఇళ్లను త్వరితగతిన పూర్తి చేయాలి

### టిడ్కో లబ్ధిదారులను రాజకీయాలకు బలి చేయొద్దు.

### అర్హులందరికీ టిడ్కో ఇండ్లు ఇవ్వాలి -సిపిఎం పార్టీ నాయకులు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 11**

సిపిఎం పార్టీ ప్రజా అధ్యయన యాత్రలో భాగంగా మంగళవారం గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలోని మోడం పల్లి సమీపంలో ఏడేళ్ల క్రితం నిర్మించిన టిడ్కో ఇండ్లను సిపిఎం బృందం సందర్శించారు . ఈ సందర్భంగా సిపిఎం నాయకులు టి ఆవులయ్య మాట్లాడుతూ 2018 తెలుగు దేశ ప్రభుత్వం హయాంలో ఏడేళ్ల క్రితం ప్రారంభించిన టిడ్కో ఇళ్లను నిర్మాణం పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసి పేదల సొంతింటి కలను నెరవేర్చాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గత ఏడేళ్లుగా లబ్ధిదారులను అధికార ,ప్రతిపక్ష రాజకీయ ఉచ్చుకు బలయ్యారని అన్నారు. 2018లో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో నిర్మాణం ప్రారరంభించి చేపట్టిన టిడ్కో ఇండ్ల ప్రక్రియను ఆ తరువాత అధికారం చేపట్టిన వైసిపి ప్రభుత్వం రాజకీయరంగుతో తీవ్ర నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. 9 నెలల క్రితం తిరిగి అధికారం చేపట్టిన తెలుగుదేశం కూటమి ప్రభుత్వం నిర్మాణం పూర్తి చేసేందుకు మొదటి బడ్జెట్లో ప్రధానత ఇవ్వకుండా బడ్జెట్లో నిధులు కేటాయించలేదని ఆరోపించారు. టిడ్కో ఇండ్లు కేటాయించిన లబ్ధిదారుల నుండి బ్యాంకు రుణాలు మంజూరు చేయించి, గృహాలు పొందకుండానే వడ్డీలు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడడం అత్యంత బాధాకరమని ఆవేదన వ్యక్తచేశారు. టిడ్కో ఇళ్లకు మౌలిక సౌకర్యాలు కల్పించి లబ్ధిదారులకు త్వరితగతిన అప్పగించాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు బి నర్సింలు డి శ్రీనివాసులు డి వి ఎన్ మూర్తి శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



## పోలేరమ్మ పొంగళ్ళు కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల, గంగసాని





**పామూరు, పెన్ పవర్, మార్చి 11**

మండలం లోని నర్రమారెళ్ల గ్రామంలో పోలేరమ్మ పొంగళ్ళు కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, గంగసాని మండల పార్టీ అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణ రెడ్డి, నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, గుంటుపల్లి సుబ్బారాయుడు, గుంటుపల్లి చిన్నక్క, గుంటుపల్లి నాగేశ్వరావు, గుంటుపల్లి బసవయ్య, గుంటుపల్లి చిన్న, గుంటుపల్లి నరేంద్ర, మిరియం పరమేశ్వరరావు, పావులూరి నారాయణ, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, గుంటగాని నాగేశ్వరావు, పి.చిన్న, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, నియోజకవర్గం సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసులు, లెక్కల వెంకటేశ్వర రెడ్డి, తవ్వ సాగర్ రెడ్డి, గుడిమెట్ల వేణు, ఎలిక అచ్చయ్య, మన్నం మాధవరావు, షేక్ నాయబ్ రసూల్ (యం80), పేరం కొండారెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, ఎలియేజర్,చెన్నుపల్లి శ్రీనివాసులు, ఇర్రి వెంకటేష్, యన్. గొల్లపల్లి సర్పంచ్ నారాయణ రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామి రెడ్డి, ఈర్ల శ్రీను, మోటు, కంటూ కేశవ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యలూరివారిపల్లి గ్రామములో నగర సంకీర్తన కార్యక్రమం



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 11**

చంద్రశేఖరపురం మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో ఏకాదశి సందర్భంగా సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగర సంకీర్తన కార్యక్రమం ఘనముగా నిర్వహించారు ఈ సందర్భంగా భక్తులు భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన కార్యక్రమంలో పాల్గొన్నారు గ్రామంలోని ప్రధాన వీధుల్లో భజనలు చేస్తూ స్వామివారి భక్తి గీతాలు అలపిస్తూ నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ మండల కమిటీ సభ్యులు నేలటూరి రమణారెడ్డి గ్రామ ధార్మిక సమితి సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## “పరోపకారం మిదం శరీరం” నా జీవితం అంతా సేవ చేస్తూనే ఉంటా...దేవతి భగవన్నారాయణ

### వీరి సేవలను గుర్తించి “ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ” ఊటీ వారిచే “డాక్టరేట్” ప్రధానం



**పెద్ద దోర్నాల పెన్ పవర్ ఫిబ్రవరి 10**

పెద్దదోర్నాల మండలం అయిన ముక్కుల ప్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు దేవతి బాలకోటయ్య కుమారుడు మంగళగిరి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తశ్రీ దేవతి భగవన్నారాయణ సామాన్య కుటుంబంలో జన్మించి,స్వశక్తి తో అంచెలంచెలుగా ఎదిగి,సమాజానికి తనవంతుగా చేయూత నివ్వాలనే సత్సంకల్పంతో, ఎన్నో సామాజిక ,ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భూరి విరాళాలు అందించారు. ఎక్కడ సహాయం కావాలని ఆయన దృష్టికి వస్తే చాలు,లేదనకుండా తనవంతుగా తప్పక చేయూత నివ్వటం ఆయనకు ఒక అలవాటుగా మార్చుకున్నారు. వ్యాపారం వృత్తి గా ఉన్నప్పటికీ, మానవసేవ,మాధవసేవ నా ప్రవృత్తి గా సేవ చేస్తూనే ఉంటానని ఆయన పదే పదే వారి స్నేహితులతోనే చెప్పటమే కాకుండా, చేతలతో చేసి చూపించిన ధీరో దాత్తుడు భగవన్నారాయణ. రియల్ ఎస్టేట్ రంగం,బిల్డర్ ,మరియూ ఫైనాన్స్ రంగాలలో ఎంతో ఉన్నత స్థితికి చేరినా,సామాన్యుడిలా అందరికీ అందుబాటులో ఉంటూ..స్నేహానికి,విలువనిస్తూ, ప్రతిరోజూ ఉదయం స్నేహితులతో ఒక రెండు గంటలు గడపకపోతే ఆయన దినచర్య ప్రారంభం కానట్లే. ముమ్ముందు ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వారి స్నేహబృందం అయిన “రచ్చబండ” కమిటీ సభ్యులు పెద్ద దోర్నాల మండలం చెందిన స్నేహితులు గ్రామస్తులు ఆయనతో చదువుకున్న స్నేహితులు అభినందనలు తెలిపారు.

# యువత పోరు గోడ పత్రికను ఆవిష్కరించిన గంగసాని, వైసీపీ నాయకులు

**పామూరు, పెన్ పవర్, మార్చి11.**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి నేడు 12 వ తేదీన తలపెట్టిన "యువత పోరు" అనే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షులు గంగసాని హుస్సేన్ రెడ్డి పార్టీ శ్రేణులను కోరారు. స్థానిక వైసిపి కార్యాలయంలో మండల పార్టీ నాయకులతో కలిసి గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి నేడు12 తేదీన ఒంగోలులో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం 100 చేయడం జరుగుతుందన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని



గంగసాని హుస్సేన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు మచ్చ నాయబ్ రసూల్, జొన్నలగడ్డ



గోవిందయ్య, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ గయాజ్, ఇర్రి కృష్ణారెడ్డి, ఎస్టీ సెల్ విభాగం అధ్యక్షులు శ్రీ రామ్ శ్రీనివాసులు, షేక్ నాయబ్ రసూల్ (యం80), బారా షరీఫ్, ఎలిక అచ్చయ్య, తుపాకుల ఆంజనేయులు, సుత్తినేని రమణయ్య, షేక్ రసూల్ ఖాన్, భవాని వెంకటేశ్వర్లు, సూరీపోగు మాల్యాద్రి, యేండ్లూరి సాల్మన్, ఆంధ్ర తిరుపాలు, మన్నం మాధవ, డబ్బుకోట్లు వెంకటేష్, ఇర్రి వెంకటేష్, పాలేటి ప్రేమ్ కుమార్, బి .జ్యోతిరావు, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, చల్లా నారాయణ, ముల్లంగి రవీంద్ర రెడ్డి, బాధభాగ్ని రాజు, పేరం కొండారెడ్డి, చెన్నూబోయిన శ్రీను, వెగ్గలం బాల బ్రహ్మ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధికి సహకరించండి





**చీరాల,పెన్ పవర్,మార్చ్ 11**

చీరాల ఎమ్మెల్యే మద్దులూరు మాలకొండయ్య సచివాలయలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ను మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి సహకరించాలని కోరారు.

సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత , కౌన్సిలర్ సాంబశివరావు, అక్కయ్యపాలెం మాజీ సర్పంచ్ జంగిలి రాముడు తదితరులు పాల్గొన్నారు.

# దేవాంగ భవన్‌కు రెండు లక్షలు విరాళం



**చీరాల, పెన్ పవర్, మార్చ్ 11**

చీరాల మండలంలోని దేవాంగపురిలో నిర్మిస్తున్న దేవాంగ భవన్ కు బట్ట మోహన్ రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ వారు రెండు లక్షల రూపాయలు విరాళాన్ని మంగళవారం అందజేశారు. దేవాంగపురిలోని శివాలయంలో జరిగిన కార్యక్రమంలో ట్రస్ట్ అధినేతలు బట్ట మోహన్ రావు పుష్పవల్లీలు జ్యోతిర్మయి దేవాంగ సమితి వారికి రెండు లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా బట్ట మోహన్ రావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మంగళ శనివారం పేదలకు అన్నదానం చేస్తున్నట్లు వివరించారు. పేద విద్యార్థులకు చదువుకునేందుకు చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. సమితి నాయకులు ప్రొఫెసర్ రవిబాబు, శేఖర్, బీరక పరమేష్, సజ్జశ్రీనివాసరావు, నాసిక కోటేశ్వరరావు,గుత్తి పరంజ్యోతి, పుట్టమరాజు సీతారామయ్య, రోహిణి కుమార్ తదితరులు పాల్గొన్నారు. 60 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన కలెక్టర్ అరుణ్

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 11:**

పల్నాడు జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు మంగళవారం ముప్పాళ్ళ మండలంలో పర్యటించారు. ముందుగా చాగంటి వారి పాలెం లో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పి4 సర్వే ప్రక్రియను స్వయంగా ఇంటికి వెళ్లి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చాగంటి వారి పాలెం లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేస్తున్న పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఉపాధి కూలీలతో మాట్లాడుతూ ఎంతకాలంగా పనులు చేస్తున్నారు, ఉపాధి హామీ నిధులు సకాలంలో అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి భవాని శంకర్, ఇబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అధికారంలో ఉండి విద్యార్థులకు రూ.6,500 కోట్లు ఎగ్గొట్టిన జగన్, ఇప్పుడు ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు


**- నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపి విద్యార్థుల జీవితాలతో ఆటలాడిన అవినీతి పరుల్ని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నా : ప్రత్తిపాటి.**

**- 12 లక్షల మంది విద్యార్థులు విద్యకు దూరమయ్యేలా చేయడమే జగన్ విద్యారంగంలో సాధించిన ప్రగతి**

**- పీ ఆర్సీ అడిగిన ఉపాధ్యాయులపై కక్షసాధింపులకు పాల్పడి మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టిన ఘనత జగన్ ది**

**- రెండు దశాబ్దాల్లో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర విద్యారంగంలో నూతన సంస్కరణలకు లోకేశ్ శ్రీకారం చుట్టారు**

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 11:**



విద్యార్జనతో ఎందరో సామాన్యులు, అసామాన్యులుగా ఎదిగారని.. ఉన్నత శిఖరాలను అధిరోహించారు. ఏ.పీ.జే. అబ్దుల్ కలామ్, నీలం సంజీవరెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్ వంటి మహనీయులే అందుకు నిదర్శమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్ర విద్యారంగం-ప్రభుత్వ పాఠశాలల స్థితిగతులపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడారు. రెండు దశాబ్దాలుగా విద్యారంగంలో ఎవరూ చేయని నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు.

**జగన్ హయాంలో 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు...:** " ప్రముఖ తత్వవేత్త అరిస్టాటిల్ ఒక సందర్భంలో సమాజంలోని సభ్యుడిగా అన్ని సామర్థ్యాలను పూర్తిస్థాయిలో వినియోగించడం ద్వారా తన లక్ష్యాలను నెరవేర్చుకునే ఏకైక ప్రక్రియ విద్య అని అభిప్రాయడ్డారు. అటువంటి కీలకమైన విద్యాశాఖను యువనేత, డైనమిక్ లీడర్ నారాలోకేశ్ నిర్వహిస్తుండటం శుభపరిణామం. గత రెండు దశాబ్దాల్లో ఎవరూ చేయని విధంగా విద్యారంగంలో నూతన సంస్కరణల అమలుకు లోకేశ్ శ్రీకారం చుట్టారు. అంతా బాగుందని నమ్మించే ప్రయత్నం చేయకుండా, గత ప్రభుత్వ లోపాలను ఒక్కొక్కటిగా సరిదిద్దుతూ లోకేశ్ ముందు కెళుతున్నారు. జగన్మోహన్ రెడ్డి హాయాంలో 12 లక్షల మంది విద్యార్థులు డ్రాపౌట్ అయ్యారని తెలిశాక ఆశ్చర్యపోయాము. అంతటి దరిద్రపు పాలన గత ముఖ్యమంత్రి చేయబట్టే 12 లక్షల విద్యార్థులు విద్యకు దూరమయ్యారు. 587 పాఠశాలలు మూతపడేలా, 1365 ఎయిడెడ్ విద్యాసంస్థలకు తాళాలుపడేలా గతప్రభుత్వం వ్యవహరించిందన్నారు. టీచర్లను మద్యం దుకాణాల వద్ద కాపలా పెట్టడం, వారితోనే మరుగుదొడ్లు శుభ్రం చేయించడం వంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం ద్వారా జగన్ వారిపై కక్షసాధింపులకు పాల్పడ్డాడు. పీఆర్సీ అడిగారని లాఠీఛార్జ్ చేయించాడు.

**నెలలో 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహణ మంత్రి లోకేశ్ పనితీరుకు నిదర్శనం..:** ప్రపంచవ్యాప్తంగా విద్యారంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ అమల్లో మార్పులకు శ్రీకారం చుట్టి, ఈ విద్యాసంవత్సరం నుంచే అమలు చేయడం లోకేశ్ చిత్తశుద్ధికి నిదర్శనం. గత ముఖ్యమంత్రిలా మాట ఇచ్చి తప్పకుండా, ఈ ప్రభుత్వం ఈ నెలలోనే 16,347 పోస్టులతో డీఎస్సీ నిర్వహించనుండటం లోకేశ్ పనితీరుకు నిదర్శనం. జగన్ తీసుకొచ్చిన చీకటి జీవో 117 రద్దు చేసి దానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు. గత ప్రభుత్వం బకాయిపెట్టిన 788కోట్లను ఈ ప్రభుత్వం విద్యార్థులకు అందించింది. అమ్మఒడి పేరుతో జగన్ తల్లుల్ని వంచించి, చదివే ప్రతి విద్యార్థికి ఏటా రూ.15వేలు ఇస్తానని నమ్మబలికి చివరకు విద్యార్థుల సంఖ్యలో, చెల్లింపుల్లో కోతలు పెట్టాడు. జగన్ లా కాకుండా తల్లికి వందనం మే నెల నుంచి కూటమి ప్రభుత్వం పారదర్శకంగా అమలుచేయనుంది.


విద్యార్థులకు 6,500 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, ఇతర బకాయిలు ఎగ్గొట్టిన జగన్, ధర్నాలకు పిలుపునివ్వడం సిగ్గుచేటు. పాఠశాలల భవనాలకు రంగులు వేసి వేలకోట్లు దిగమింగిన వైసీపీ ప్రభుత్వం, విద్యార్థులకు సరైన మౌలిక వసతులు కూడా కల్పించలేదు. జీవో 77 తో పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్ మెంట్ రద్దుచేసిన ఘనత కూడా జగన్ దే. 6,500 కోట్లకు పైగా విద్యాదీవెన, వసతి దీవెన బకాయిలు పెట్టిన జగన్ సిగ్గులేకుండా ధర్నాలకు పిలుపునిస్తున్నారు. విద్యార్థుల కిట్లు, చిక్కీలు, కోడిగుడ్ల సరఫరాలో కూడా అవినీతికి పాల్పడిన ఘన చరిత్ర జగన్ ది. గత ప్రభుత్వంలో కంటే 30శాతం తక్కువ కు టెండర్లు రావడం ఈ ప్రభుత్వంలో జరిగింది. ఇవన్నీ గమనించాక నాడు-నేడు పథకంపై సమగ్ర విచారణ జరిపించి అవినీతికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మంత్రి లోకేశ్ ను కోరుతున్నాను. ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ అమలుకోసం విద్యాశాఖ మంత్రి లోకేశ్ చేస్తున్న ప్రయత్నాలు ఫలించి విద్యార్థుల జీవితాలు బాగుపడనున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ దిశగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ఆలోచనలు నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతాయి. విద్యార్థులు, తల్లిదండ్రుల నమ్మకాన్ని, ఆశల్ని నిజం చేసేలా లోకేశ్ విద్యాశాఖ ను సమర్థవంతంగా నిర్వహిస్తుండటం ప్రజలకు గర్వకారణం." అని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

# జనసేన అంటే చరణ్‌తే..చరణ్‌తే అంటే జనసేన

**నాటి కూటమి మొదటి సభ నుంచికూటమి అభ్యర్థుల గెలుపులోనూ కీలక పాత్ర...**

**సేవా తత్పరతతో ప్రజల హృదయాల్లో చెరగని సంతకం-నేడు జనసేన నాయకులు మండలనేని చరణ్‌తేజ జన్మదినం**

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 11:**



చిలకలూరిపేట:కలలు కనే యువత కి అవకాశం, జనసైనికులకు మనోధైర్యం,వీర మహిళలు కి సువర్ణ హస్తం, పేద బడుగు బలహీన వర్గాలకు కలల స్వప్నం జనసేన పార్టీ. ప్రజల కోసం నిలబడి నిండుమనసుతో, మెండి ధైర్యంతో పోరాటం చేసి విజయం సాధించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ అంటే మండలనేని చరణ్‌తేజకు అంతులేని అభిమానం. జనసేన పార్టీ అంటే విధేయత. పార్టీ పట్ల నిబద్ధత అందుకే జనసేన పార్టీ నాయకుడు మండలనేని చరణ్‌తేజ అంటే యువతలో అంత క్రేజ్. అది సేవా కార్యక్రమం అయినా, పార్టీ కార్యక్రమమైనా చరణ్‌తేజ పిలుపు నిస్తే వేలాదిగా అభిమానులు వచ్చివాలుతారు.

**జనసేన అంటే చరణ్‌తేజ..చరణ్‌తేజ అంటే జనసేన**

జనసేన అంటే చరణతేజ.. చరణ్ తేజ అంటే జనసేన అన్న విధంగా పార్టీ పట్ల నిబద్దతో వ్యవహిస్తున్నారు కాబట్టే పార్టీ సుప్రీం పవన్ కళ్యాణ్ దృష్టిలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల కోసం నిత్యం పోరాటాలు.. సేవా కార్యక్రమాల్లో మునిగి పోయిన చరణ్‌తేజ ఎంత ఎత్తుకు ఎదిగినా అభిమానుల గుండెల్లో ఒదిగే ఉంటారు. పార్టీ పిలుపు ఇస్తే ఆ కార్యక్రమం విజయవంతం చేయటానికి అహర్నిశలు కష్టపడేవారు. ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఇబ్బందులు ఎదుర్కొన్నా, 30 ఏళ్ళు నాదే అధికారం అనుకున్న వాళ్ళ అహంకారాన్ని అణిచి ప్రతిపక్ష హోదా అడుక్కునే స్థాయికి తెచ్చినా చరణ్‌తేజలో నిత్యం కార్యకర్తల మధ్యే ఉండటం చరణ్‌తేజ లక్షణం. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదినం అయితే చరణ్‌తేజకు అది పండుగ రోజే. యువకులను సమీకరించి ఎన్నో సేవా కార్యక్రమాలకు రూపకల్పన చేసేవారు. ఇలా చరణ్‌తేజ ఆధ్వర్యంలో ఏర్పాటైన అన్నదానాలు, రక్త దాన శిబిరాలు లేక్కలేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొన్ని నెలల కాలంలోనే ప్రజా సంక్షేమాభివృద్ధి పథకాలు అమలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతుంది. ఈ క్రమంలోనే జనసేన పార్టీ సిద్ధాంతాలను, ఆశయాలను గ్రామా, గ్రామానా ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి ఇతేధికంగా కృషి చేస్తున్నారు. ఇటీవల జనసేన పార్టీ సభ్యత్వాలు చేర్పించాలని పిలుపు నిచ్చింది. అధినేత పవన్ కళ్యాణ్ పిలుపును ఆదేశంగా భావించిన చరణ్‌తేజ 1000 జనసేన పార్టీ సభ్యత్వాలు చేర్పించి కొత్త రికార్డు సృష్టించారు.

**నాటి కూటమి మొదటి సభ నుంచిపార్టీ గెలుపులోనూ కీలక పాత్ర...**

కూటమి పార్టీల పొత్తు ఖరారయ్యాక ఎన్నికలకు ముందు కీలక సభను చిలకలూరిపేటలో నిర్వహించారు. ఈ సభలో దేశ ప్రధాని నరేంద్రమోడీ హాజరయ్యారు. ఈ సభ విజయవంతం చేయడంలో మండలనేని చరణ్‌తేజ కీలక పాత్ర పోషించారు. వేలాదిగా తరలివచ్చిన అధికారులకు, ప్రజలకు తాను అన్నపానీయాలు అందించారు. అధికారులకు వసతి సౌకర్యం కల్పించారు. పవన్ కళ్యాణ్ నిలువెత్తు కటౌట్, రెపరెపలాడిన జనసేన పతకాలు సభలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రేయింపగలు కష్టపడి చరణ్‌తేజ అభిమానులు, కార్యకర్తలు వీటిని ఏర్పాటు చేశారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు గెలుపులో చరణ్‌తేజ రచించిన వ్యూహం ఫలించింది. పోల్ మేనేజ్‌మెంట్‌లో చరణ్‌తేజ సక్సెస్ అయ్యారు. ఒక వైపు జనసేన పార్టీ అభిమానుల ఓట్లు చెదిరి పోకుండా పోలింగ్ స్టేషన్ వరకు వెళ్లటానికి , బయట ఉన్న వ్యక్తులను కూటమి అభ్యర్థుల కు ఓటు వేసే సన్నద్ధం చేసేలా వ్యూహం రచించారు. ఇందుకు అవసరమైన వ్యక్తులను కలుస్తూ, చాపకింది నీరులా ప్రచారాన్ని నిర్వహిస్తూ, అర్థిక వనరులను అవసమైన మేర వినియోగిస్తూ,కూటమి పార్టీల కార్యకర్తలు మధ్య సమన్వయం చేసుకుంటూ కొత్త చరిత్రకు నాంది పలికారు.

**సేవా తత్పరతతో ప్రజల హృదయాల్లో చెరగని సంతకం..**

తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చెప్పిన ప్రజల పట్ల సేవాతత్పరత కలిగి ఉండాలన్న సదాశయాన్ని చరణ్‌తేజ త్రికరణ శుద్ధిగా నమ్మి ఆచరణలో పెట్టారు. తండ్రి మండల నేని సుబ్బారావు కొందరు విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు. ఎన్నో గుప్త దానాలు చేశారు. కళామందిర్ సెంటర్లోని శ్రీ గంగా బాల త్రిపుర సుందరి సమేత నాగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్గా దేవస్థానం పునరుద్ధరణ విషయంలో సహాయ సహకారాలు అందించారు ఆయన నుంచి వచ్చిన లక్షణాలను పునికి పుచ్చుకొన్న చరణ్ తేజ పట్టణంలో, ఆ తర్వాత నియోజకవర్గంలో కష్టమని వచ్చిన వారిక ఆదరించారు. చేయూత అందించి, భరోసాగా నిలబడ్డాడు. చరణ్‌తేజ చేయత ఎంతో మంది బాధితులకు ఇబ్బందులు తొలగించింది. తిరిగి మామాలుగా బ్రతకటానికి ధైర్యాన్ని ఇచ్చింది. అయితే చరణ్‌తేజలో ఉన్న మంచి గుణమేమిటంటే వేలాది మందికి సహాయం అందించినా, ఎంతో మంది జీవితాలు నిలబెట్టినా ఎక్కడా బయటకు పొక్కకుండా జాగ్రత్తపడేవారు. ఒక చేతి నుంచి అందించే సహాయం మరో చేతికి తెలియకుండా అనేక గుప్తదానాలు చేస్తున్నారు. రాజకీయ, సేవా రంగంలో తనదైన ముద్ర వేసుకుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న మండలనేని చరణ్‌తేజ జన్మదినాన్ని ఈ రోజు ఆయన అభిమానులు, యువత పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు.అనేక సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారుఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఎప్పుడూ ఆనందంగా ఉండాలని జనసేన పార్టీలో మరింతగా ఎదగాలని, ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆయన అభిమానులు అకాంక్షిస్తున్నారు.

# అమీర్ బాబు ఆధ్వర్యంలో టిడిపి సభ్యత కార్డులు పంపిణీ



**పామూరు, పెన్ పవర్ మార్చి 11**

కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి అదేశాలమేరకు 270 బూత్ పరిధిలో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, బూత్ సబ్ ఇంచార్జి దర్శి రమేష్, పట్టణ టిడిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ (కావేరి) లతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వా కార్డులను పంపిణీ చేశారు.

# సబ్ రిజిస్టార్‌పై గుర్తు తెలీని వ్యక్తులదాడి

***తల పై బలమైనగాయం వైద్యశాలకు తరలింపు***

***రిజిస్ట్రేషన్ విషయంలో తలెత్తిన వివాదమంటున్నారు***



**గిద్దలూరు, పెన్ పవర్, మార్చి11**

గిద్దలూరు సబ్ రిజిస్టర్ కృష్ణమోహన్ పై గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం రాత్రి దాడికి పాల్పడ్డారు. పట్టణంలోని శర్మ వీధిలో నివాసముంటున్న సబ్ రిజిస్టర్ కృష్ణమోహన్ తన ఇంట్లో ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు ఇంటిలోకి ప్రవేశించి దాడికి పాల్పడ్డారు. దీంతో సబ్ రిజిస్టర్ కు తలపై బలమైన గాయాలయ్యాయి. సబ్ రిజిస్టర్ కృష్ణమోహన్ తనపై గుర్తుతెలియని వ్యక్తులు దాడికి పాల్పడినట్లుగా గిద్దలూరు అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సబ్ రిజిస్టర్ పై జరిగిన దాడిపై విచారణ చేపట్టారు. సబ్ రిజిస్టర్ ఇంటి పరిసరాలను పరిశీలించారు. సబ్ రిజిస్టర్ కృష్ణమోహన్ తలకు బలమైన గాయం కావడంతో అతనిని గిద్దలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తన ఇంట్లో రిజిస్ట్రేషన్ గురించి మాట్లాడడానికి వచ్చామని చెప్పి గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు తనపై దాడికి పాల్పడినట్లుగా సబ్ రిజిస్టర్ కృష్ణమోహన్ తెలిపారు తనను కొడుతున్న సమయంలో ఓ వ్యక్తి మొబైల్ లో వీడియో చిత్రీకరించినట్లుగా తెలిపారు. సబ్ రిజిస్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్ తెలిపారు.

# పీ-4% జసర్వేకు సహకరించాలి


**ఈ సర్వేతో ఏ పథకాలు తొలగించరు**

**పేదలను ఆర్థికంగా సంప న్నులను చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యం**

**మున్సిపల్ కమిషనర్ పిశ్రీహరిబాబు**

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 11:**

రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించి ప్రతి ఇంటా 'ఆరోగ్యం, ఆదాయం, ఆనందం' ఉండాలని ముఖ్యమంత్రినారాచంద్రబాబునాయుడు సంకల్పించారని, ఇందులో భాగంగానే ఆర్థిక అసమానతలను తొలగించి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలని సదాశయంతోపబ్లిక్-ప్రైవేట్-పీపుల్-పార్టనర్‌షిప్(పీ-4) సర్వేకు శ్రీకారం చుట్టారని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 8 నుంచి 18వ తేదీ వరకు పురపాలక సంఘ పరిధిలో సర్వే కొనసాగుతుందని చెప్పారు. ఇందు కోసం సర్వే సిబ్బంది ఇళ్లకు వచ్చినప్పుడు వారు అడిగిన వివరాలు చెప్పి సహకరించాలని సూచించారు.పథకాలు తొలగిస్తారన్న అపోహలు ఉన్నాయని,ఈ సర్వే వల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని కమిషనర్ స్పష్టం చేశారు. పీ-4. ఈ పథకం కింద.. అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వం ఎంపిక చేయనుందని,. 20 శాతం మందికి ఈ పీ-4ను అమలు చేయనున్నారని వెల్లడించారు. .పేదలను ఆర్థికంగా కొంత మేరకు సంప న్నులను చేయడమే ఈ పథకం ముఖ్య లక్ష్యమని తెలిపారు. ప్రజలు అపోహలు వీడి సర్వేకు సహకరించాలని కోరారు.



పెన్ పవర్
గుంటూరు। బాపట్ల। పల్నాడు

# ఘనంగా చప్పిడి.రాము జన్మదిన వేడుకలు



**పెన్ పవర్ కారంపూడి మార్చి 11:**
కారంపూడి పట్టణంలో పలు వీధుల్లో మండల మాజీ అధ్యక్షులు చప్పిడి రామ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నేతల ఆధ్వర్యంలో ముందుగా కేక్ కటింగ్ చేసి.. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలో తమ అభిమానులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జనసేన సమన్వయకర్త బుసా. రామాంజనేయులు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత పోరు వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన కరణం వెంకటేష్





**చీరాల,పెన్ పవర్,మార్చ్ 11**
చీరాలలో ని రామకృష్ణాపురం క్యాంప్ కార్యాలయం నందు చీరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ముఖ్య నాయకులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ బాబు మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో మరియు జిల్లా కేంద్రాలలో విద్యార్థులకు రావలసిన ఫీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన బకాయిలు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని కోరుతూ వైఎస్ఆర్సిపి ఫీజు పోరు నిరసన కార్యక్రమం జరగనున్నదని, ఈ కార్యక్రమం బుధవారం ఉదయం 10 గంటలకు బాపట్ల పట్టణంలోని రథంబజార్ లో గల బాపట్ల జిల్లా వైస్సార్సీపీ ఆఫీస్ నుండి ప్రారంభమై ర్యాలీ గా బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరుగుతుందని అన్నారు , కావున ఈ కార్యక్రమంలో చీరాల నియోజవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# పఠాన్ మహబూబ్ ఖాను కీలక పదవి





**చీరాల,పెన్ పవర్,మార్చ్ 11**
గుంటూరు డివిజన్ రైల్వే యూజర్స్ సలహా సంప్రదింపుల కమిటీ సభ్యుడిగా టీడీపీ నాయకుడు పఠాన్ మహబూబ్ ఖాన్ ను నియమించారు. ఈ మేరకు మంగళవారం చీరాల ఎంజీసీ మార్కెట్లో ఆయన్ని టీడీపి శ్రేణులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తనకు అప్పజెప్పిన ఈ పదవికి తగిన న్యాయం చేసేలా కృషి చేస్తానని అన్నారు. వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు.తనకు పదవి ఇచ్చిన ఎంపీ కృష్ణ ప్రసాద్, సహకరించిన చీరాల ఎమ్మెల్యే కొండయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# బోలయాపాలెం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం




**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 11:**
కర్లపాలెం మండలం బోలయపాలెం గ్రామం నందు పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి రత్నకుమారి మాట్లాడుతూ రబీ సీజన్ లో పంట నమోదు చేసుకున్న తాలూకా ముసాయిదా జాబితా రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉంటుందని, సవరణలు ఏమైనా ఉంటే ఈ నెల 17 వ తేదీ లోపల గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు. వ్యవసాయశాఖ తరపున సంక్షేమ పథకాలు పొందాలంటే ఈ నెల ఆఖరు లోపల తప్పనిసరిగా రైతు గుర్తింపు సంఖ్య పొందాలని సూచించారు. మినుము మరియు పెసర వేసి పంట నమోదు చేయించుకున్న రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా కనీస మద్దతు ధరకు వేసుకోవచ్చని తెలిపారు. దీని కొరకు రైతులు మొదట రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. పెసరకు క్వింటాలుకు ?8682 కనీస మద్దతు ధర ప్రభుత్వం కల్పించగా, మినుముకు ?7400 క్వింటాలుకు కల్పిస్తుందని తెలిపారు. అయితే ప్రభుత్వ నియమాల ప్రకారం 12% తేమ ఉండాలని, యితర వ్యర్థాలు 2% కు మించి ఉండకూడదని, విరిగిన/ రంగుమారిన గింజలు 3% లోపల ఉండాలని సూచించారు. నేల పుష్టికి పచ్చిరొట్ట పైరు వేసి దున్నడం ఎంతో ముఖ్యమని, తద్వారా నేల లోని చౌడు విరిగి భూమి గుల్లబారుతుందని తెలిపారు. అనంతరం వేరుశెనగ చేలను పరిశీలించి నల్లి ఉందని గుర్తించారు. నల్లి నివారణకు ఫిప్రోనేల్ 5% %బ్లా% ఎకరాకు 300 మి లీ పిచికారీ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుమంత్ కుమార్, విస్తరణ అధికారి భాగ్యలక్ష్మి, గ్రామ వ్యవసాయ సహాయకుడు కళ్యాణ్, రైతులు పాల్గొన్నారు.

# మాతృ, శిశు మరణాలను అరికట్టాలి




**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి 11:**
పల్నాడు జిల్లా మాతృ, శిశు మరణాలను అరికట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి అన్నారు. మంగళవారం స్థానిక జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో మాతృ, శిశు మరణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో సిరిగిరిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరెపల్లి ముప్పాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో జరిగిన రెండు మాతృ మరణములు, అలాగే నరసరావుపేట లోని రామిరెడ్డి పేట రామిరెడ్డిపేట యూ పీహెచ్ సి ,సత్తెనపల్లి కో-లొకేటెడ్ పీహెచ్ సి , వినుకొండ కో-లొకేటెడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలలో జరిగిన మూడు శిశుమరణాల పై సమీక్షించారు. ఈ మాతృ మరియు శిశు మరణాలను సంభవించడానికి గల కారణాలను సంబంధిత హాస్పటల్ వారి నుండి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సంబంధిత వైద్యాధికారులు మరియు కాన్పులు నిర్వహించిన ప్రైవేటు వైద్యశాల నుండి హాజరైన గైనకాలజిస్ట్ , అనస్తిష్టు , చిన్నపిల్లల వైద్యులను. విచారించి మరణాలకు దారి తీసిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ విధమైన మాతృ మరియు శిశు మరణాలు జరగరాదని అన్నారు. గర్భిణీ స్త్రీలందరిని తగు విధముగా పోషకాహారం తీసుకునే విధంగా తగిన సమయానికి అన్ని గర్భిణీ పరీక్షలు అనగా హిమోగ్లోవిన శాతం మరియు గర్భస్థ శిశువు యొక్క కదలికలను అన్నింటిని తెలుసుకునుటకు గాను ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచితంగా చేయు అల్ట్రా సోనోగ్రఫీ, టిఫ పరీక్షలను చేయించుకునే విధంగా గర్భిణీ స్త్రీలను ప్రోత్సహించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ పద్మావతి, డాక్టర్ బి గీతాంజలి, డాక్టర్ మంత్రు నాయక్, డాక్టర్ లక్ష్మణరావు, సురేఖ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవు



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 11:**
ఆహార పదార్థాలలో కల్తీకి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఫుడ్ సేఫ్టీ ట్రెయినర్ కలకండ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఫుడ్ సేఫ్టీపై మంగళవారం స్థానిక ఆహార భద్రత శిక్షణా కార్యాలయము నందు హోటల్ వ్యాపారులకు ఆహార భద్రత పై శిక్షణా కార్యక్రమం జరిగింది. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నారు. లేనిపక్షంలో అపరాధ రుసుము విధించటం జరుగుతుందన్నారు. జిల్లా గెజిటెడ్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ దేవరాజు గారు మాట్లాడుతూ, కల్తీ ఆహారం ద్వారా ఏ వ్యక్తికైనా ప్రాణహానీ జరిగితే రూ.10 లక్షల జరిమానా విధించటం జరుగుతుందని చెప్పారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ గారు మాట్లాడుతూ ఆహార పదార్థాల అమ్మకాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ కన్స్యూమర్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ అయిన చదలవాడ హరిబాబు పాల్గొన్నారు, ప్రతీ ఒక్కరూ ఆహార భద్రత పై శిక్షణ తీసుకుని వ్యాపారం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఫాస్టాక్ మేనేజర్ నవీన్, స్థానిక ఫోస్టాక్ ఫీల్డ్ ఎక్సిక్యూటివ్ ఆఫీసర్స్ గోపి, వెంకటేష్ మరియు తదితరులు;పాల్గొన్నారు.

# షటిల్ క్రీడాకారులకు సత్కారం



**చీరాల, పెన్ పవర్, మార్చ్ 11**
చీరాల ఇండోర్ షటిల్ కోర్టులో జాతీయస్థాయి షటిల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డాక్టర్లు రామకృష్ణ, బాబురావు, రమేష్ లు మాట్లాడుతూ చీరాల ప్రాంతంక్రీడాకారులకు కొదువ లేదని అన్నారు. జాతీయస్థాయిలో ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారని ప్రశంసించారు. వారికి ఎప్పుడూ అండగా నిలుస్తుందని చెప్పారు. వారిలో 40 సంవత్సరాలుగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో అవార్డులు అందుకున్న నాగేశ్వరరావు ఆదర్శమని అన్నారుఈ నెలలో గోవాలో జరగనున్న జాతీయస్థాయి టోర్నమెంటుకు ఎంపికైన సీనియర్ క్రీడాకారుడు తుపాకుల నాగేశ్వరరావు, సుహాసిని, అంకాలు, సుమన్, కిరణ్మయిలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు శ్రీనివాస్ మూర్తి, బట్ట మోహన్ రావు, కేదార్నాథ్, సత్యనారాయణ, నాగరాజు, వీర నాగేశ్వరరావు, రాయుడు, దాసు తదితరులు పాల్గొన్నారు. సుహాసిని కి ఒకటవ షటిల్ కోర్టు వారు 5000 రూపాయలు సహాయాన్ని అందించారు.

# అధిక హాజరు ఉన్న విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

**చీరాల, పెన్ పవర్, మార్చ్ 11**
పాఠశాలకు అధిక రోజులు హాజరైన విద్యార్థులకు ప్రోత్సాహ బహుమతులను అందిస్తున్నట్లు చీరాల కస్తూరిబా గాంధీ మున్సిపల్ గరల్స్ హై స్కూల్ సైన్స్ ఉపాధ్యాయులు వి. ప్రభాకర్ రావు అన్నారు మంగళవారం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులలో గత మూడు నెలల నుంచి అధిక హాజరు ఉన్న జ్యోతి శ్రీ, గీతాదేవి, ఎస్తేరు, విష్ణు ప్రియ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందించినారు. రెగ్యులర్ గా పాఠశాలకు రావడం వలన బోధనా నైపుణ్యాలు, క్రమశిక్షణ, సమయపాలన వంటివి విద్యార్థులకు అలవాటు అవుతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.ః-



# 4271 కోట్ల ఫీజు బకాయిలు పెట్టింది జగన్ రెడ్డే

## ఫీజు పోరు తాడేపల్లి లో జగన్ రెడ్డి ఇంటి ముందు చేయండి

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్



**కందుకూరు పెన్ పవర్ మార్చి 11:**

ఫీజు రీయింబర్స్‌మెంటు, వసతి దీవెన డబ్బులు సకాలంలో చెల్లించకుండా 4271 కోట్ల బకాయిల పెట్టిన జగన్ రెడ్డి ఇప్పుడు నిరసనలకు పిలుపునివ్వడం హాస్యాస్పదం గా ఉందని, ఐదేళ్లలో గుర్తుకు రాని యువత, విద్యార్థులు పులివెందుల శాసన సభ్యులు జగన్ రెడ్డి కి ప్రతిపక్షంలో ఉండగా గుర్తొచ్చారా అని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ విమర్శించారు. గతంలో ఉన్న ఫీజు రీయంబర్స్ మెంట్ ని విద్యా దీవెనగా మార్చి తామేదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు సిగ్గులేకుండా జగన్ రెడ్డి ప్రచారం చేసుకున్నాడనీ, గతంలో విద్యార్థుల తరపున పూర్తి ఫీజులు నేరుగా కళాశాల యాజమాన్యాలకే ప్రభుత్వం అందజేసేదని కానీ జగన్ రెడ్డి మాత్రం ప్రచార్బాటంతో విద్యా దీవెన అంటూ విద్యార్థుల్ని, వారి తల్లితండ్రుల్ని మోసం చేశాడనీ, ఆ ఇచ్చేది కూడా సకాలంలో ఇచ్చాడా అంటే ఎప్పుడు ఖాతాలో వేసావాడో తెలియకుండా, కళాశాల యాజమన్యాలు విద్యార్థుల్ని వేధించేలా చేశాడనీ, కొన్ని చోట్ల హాల్ టిక్కెట్లు నిలిపివేసి, పరీక్షలు రాయనీయ్యమంటూ విద్యార్థుల్ని ఇబ్బందులకు గురి చేసి దిగిపోయే ముందు కూడా బటన్ నొక్కి డ్రామా అడాడనీ బెజవాడ ప్రసాద్ అన్నారు. టీడీపీ పాలనలో ఏటా 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజ్ రీయంబర్స్ మెంట్ చేస్తే జగన్ రెడ్డి పాలనలో కేవలం 9 లక్షల మందికి అది కూడా విడతల వారీగా ఇచ్చి, దాదాపు 7 లక్షల మంది పేద విద్యార్థులను మోసగించి ఇంకా సిగ్గులేకుండా మాట్లాడు తున్నారని, మీ పాలనలో ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు రాకపోవడంతో విద్యార్థులు మన రకాల ఇబ్బందులు పడ్డారని, ఇవ్వని ఫీజులకు కూడా పెద్ద పెద్ద పేపర్ ప్రకటనలు ఇచ్చుకుని బాకా కొట్టుకుని ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.2,832 కోట్లు, వసతి దీవెన బకాయిలు రూ.989 కోట్లు, పీజీ విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్ - రూ.450 కోట్లు బకాయిల కుప్పపెట్టి, అందినకాడికి దోచుకుని, బెంగళూరు ప్యాలస్ లో కూర్చొని నీచ రాజకీయాలు నడుపుతున్న వైసీపీ దొంగల ముఠా నాయకుడు జగన్ రెడ్డి నీ బకాయిల గురించి యువత పోరు కార్యక్రమం పోస్టర్‌ను విడుదల చేసిన వైసీపీ నాయకులు అడగాలనీ బెజవాడ ప్రసాద్ డిమాండ్ చేశారు, 5 ఏళ్లలో 4 విడతలు ఎగ్గొట్టి కేవలం ఫీజులకే రూ.4,271 కోట్ల బకాయిలు పెట్టిన జగన్ రెడ్డి ఫీజు పోరుకు పిలుపు నివ్వడం హాస్యాస్పదమని ప్రసాద్ విమర్శించారు, ఇప్పటికే కూటమి ప్రభుత్వం వచ్చాక రూ.788 కోట్ల ఫీజు రీఎంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేసిందనీ, వివిధ కళాశాలల్లో నిలిచిపోయిన 10లక్షల మంది విద్యార్థుల సర్టిఫికెట్లను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకున్నదనీ, విద్యార్థులను ఫీజు కోసం ఇబ్బంది పెడితే చర్యలు తీసుకుంటామని కాలేజీలకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందనీ, 2024 జనవరిలో విడుదల చేయాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలని జగన్ ఇవ్వకుండా ఎగ్గొడితే విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ ఆ బకాయిలని విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చేస్తున్నారనీ ప్రసాద్ తెలిపారు. రైతుపోరు అట్టర్ ప్లాప్ అయింది, అయినా పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డికి బుద్ది రాలేదని, ఫీజు పోరు కూడా ప్లాప్ అవుతుందని, రాష్ట్రం లోని యువత, విద్యార్థులు కూటమి ప్రభుత్వం ఇస్తున్న విద్యా, ఉపాధి అవకాశాలు అంది పుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నారని, పులివెందుల ఎమ్మెల్యే మాటలు విని మరోసారి మోసపోవడానికి సిద్ధంగా లేరని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాద్ తెలియజేశారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి దంపతుల పెండ్లి రోజు వేడుకలు



**కందుకూరు పెన్ పవర్ మార్చ్ 11**

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు దంపతుల పెండ్లి రోజు వేడుకలు మంగళవారం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దామా మల్లేశ్వరరావు నేతృత్వంలో అన్న క్యాంటీన్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి , అన్నా క్యాంటీన్లో స్వీట్లు పంపిణీ చేశారు. అన్నా క్యాంటీన్లో మంగళవారం మూడు పూటలా ఉచితంగా భోజన సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు తెలిపారు. ఎమ్మెల్యే దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారికి భగవంతుడు ఆయురారోగ్య అష్టైశ్వర్య భోగభాగ్యాలను ప్రసాదించాలని మల్లేశ్వరరావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ముచ్చు శ్రీను, షేక్ రఫీ ,బెజవాడ ప్రసాద్, చిలకపాటి మధు, సుధాకర్, కోటా కిషోర్, కొచ్చర్ల మాధవ తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల అదాలత్ అవగాహన సదస్సు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 11**

పట్టణంలోని పామూరు రోడ్ లో ఉన్న తిరుమల ఫంక్షన్ హాల్ నందు ఎన్ విక్టర్ ఇమ్మానుయేల్, చైర్ పర్సన్, సి జి ఆర్ ఎఫ్ విజయవాడ సూపరింటెండెంట్ ఇంజనీర్, ఒంగోలు కట్టా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల అదాలత్, అవగాహన సదస్సు నిర్వహించారు .దానిలో భాగంగా మంగళవారం కందుకూరు డివిజన్లోని వివిధ మండలాల నుండి 12 అర్జీలు రావడం జరిగినది. దానిలో 9 కంప్లైంట్ లు అక్కడకక్కడే పరిష్కరించినట్లు తెలిపారు. ఒక 3 కంప్లైంట్లు లైన్ వర్క్ ఇన్వాల్వ్మెంట్ ఉన్నందువలన ఒక 15 రోజులు వ్యవధి ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్లెల నాగేశ్వరరావు, కందుకూరు డివిజన్లోని అందరూ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# బలిజపాలెం సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

**పామూరు, పెన్ పవర్ మార్చి 11**

మండలంలోని బలిజిపాలెం గ్రామ సచివాలయంలో ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య. సచివాలయంలోని పలు రికార్డులను, రిజిస్టర్ లను పరిశీలించారు. అనంతరం సర్వేను సమద్రవంతంగా అధికారులు నిర్వహిస్తున్నారా లేదా అని గ్రామస్థులకు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీవో తో పాటు, సచివాలయ సిబ్బంది, సర్వేలు తదితరులు ఉన్నారు.





# యువ పోరుతో జగన్ కొత్త డ్రామా

## జిల్లా టీఎన్ఎస్ఎఫ్ నేత గౌస్ బాషా




**పొదిలి, పెన్ పవర్ మార్చి 11**

రాష్ట్రం లోని భవిష్యత్తును దెబ్బతీ సి, విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి యువ పోరుతో కొత్త డ్రామా మొదలు పెట్టారని జిల్లా టిఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ బాషా తీవ్రంగా విమర్శించారు మంగళవారం నాడు ఆయన పొదిలిలో మాట్లాడుతూ జగన్ వైఖరిపై దుమ్మెత్తి పోశారు గతంలో చంద్రబాబు ప్రభుత్వం 16 లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ సౌకర్యం కల్పించారని, తరువాత ప్రభుత్వంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి కేవలం 9 లక్షల మంది విద్యార్థులకే ఫీజు రియంబర్స్మెంట్ అవకాశం కల్పించి, ఏడు లక్షల విద్యార్థులకు మొండి చేయి చూపించారని విమర్శించారు తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 2.30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామని, ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ నిర్వహిస్తామని వాగ్దానాలు చేసిన జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక వాటి ఊసే మర్చిపోయారని గౌస్ బాషా తీవ్రంగా దుయ్యబట్టారు కమిషన్లకు కక్కుర్తి పడి పరిశ్రమలపై దాడులు చేసి జగన్ ప్రభుత్వం పెట్టుబడులను పొరుగు రాష్ట్రాలకు మళ్ళించారని, ఇందువల్ల రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందన్నారు ఎస్సీ ఎస్టీ మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు లక్ష కోట్లు దారి మళ్ళించి ఉపాధి పథకాలను నీరుకార్చిన ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్ కే దక్కుతుందన్నారు జగన్ ప్రభుత్వ వైఫల్యాల వల్ల నిరుద్యోగం పెరిగి ఎంతోమంది నిరుద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆయన చెప్పారు చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ 16 , 347 ఉపాధ్యాయ నియామ కాలు జూన్ లోపు భర్తీ చేస్తామని ప్రకటించడం జరిగిందన్నారు అలాగే 6, 100 పోలీసు నియామకాలను కూడా చేపట్టడం జరుగుతుందన్నారు చంద్రబాబు ప్రభుత్వం 9 మాసాల లోపు 6.5 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి మళ్ళించడం జరిగిందని అలాగే నాలుగు లక్షల ఉద్యోగాల కల్పన కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు కూటమి ప్రభుత్వ అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక, బెంగళూరు నుండి జగన్ అప్పుడప్పుడు చుట్టపు చూపుగా వచ్చి ప్రజల్ని రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారని గౌస్ బాషా ఆక్షేపించారు జగన్ ప్రభుత్వ అసమర్థతను గమనించిన ప్రజలు గత ఎన్నికల్లో కేవలం 11 సీట్లకే పరిమితం చేశారని, దీంతో ఏం చేయాలో తోచక జగన్ పిచ్చి పట్టినట్లు మాట్లాడుతున్నారని గౌస్ బాషా తీవ్రంగా విమర్శించారు జగన్మోహన్ రెడ్డి ఎన్ని నాటకాలు చేసిన, అబద్ధాలు ఆడిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని గౌస్ భాషా చెప్పారు.

# నేడు వైయస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

## గంగసాని హుస్సేన్ రెడ్డి మండల అధ్యక్షుడు



**పామూరు, పెన్ పవర్ మార్చి11**

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 15వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉదయం 8 గంటలకు పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయ ఆవరణలో జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ మరియు దివంగత మాజీ మంత్రివర్యులు డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికిని పూలమాల వేసి నివాళులుఅర్పించు కార్యక్రమం జరుగుతుందని మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ15వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మాజీ చైర్మన్, వైస్ చైర్మన్లు, జడ్పీటీసీ, కో ఆప్షన్స్ సభ్యులు, సర్పంచ్లు, ఎంపీటీసీ లు, వార్డ్ నెంబర్ సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, సోషల్ మీడియా సభ్యులు, వైయస్ఆర్ , జగనన్న అభిమానులు, నాయకులు కార్యకర్తలు అందరు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి కోరారు.

# మండలంలో మొత్తం 3465 ఎకరాలలో 1340 మంది రైతులకు పంట నమోదు

## పంట నమోదు ముసాయిదా జాబితా పై గ్రామసభ -మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్

**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 11**

రబీ సీజన్ లో పంట సాగు చేసినటువంటి రైతులు అందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రం దగ్గరకు వెళ్లి పంట నమోదు ముసాయిదా జాబితాలో నమోదు చేసిన వివరములు సక్రమంగా ఉన్నాయా లేదో అని ఒకసారి వెరిఫై చేసుకొని ఏమైనా సరి చేయవలసి ఉంటే రైతు సేవా కేంద్ర సిబ్బందికి తెలియజేయవలసినదిగా మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు ఈరోజు చంద్రశేఖరపురం మండలంలోని బోయమడుగుల మరియు చంద్రశేఖరపురం రైతు సేవా కేంద్రాలలోని రబీ సీజన్లో సాగు చేసినటువంటి పంట నమోదు పై గ్రామ సభలో పాల్గొనడం జరిగింది గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ రబీ 2024 - 25 సీజనకు సంబంధించి పంట నమోదు లో భాగంగా వ్యవసాయ మరియు రెవిన్యూ శాఖ జాయింట్ అజమాయేషు మీద సాగు చేసినటువంటి ప్రతి పొలం దగ్గరకు వెళ్లి పంట నమోదు చేయడం జరిగిందని తెలిపారు పంట నమోదు పూర్తి చేసిన వెంటనే గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రెవెన్యూ అధికారి తంబు వేసి ధ్రువీకరించిన తరువాత రైతులు వివరాలు ఒకసారి వెరిఫై చేసుకొని తంబు వేసి ధ్రువీకరించడం జరిగిందని తెలిపారు చంద్రశేఖరపురం మండలంలో మొత్తం 3465 ఎకరాలలో 1340 మంది రైతులకు పంట నమోదు చేశామని తెలిపారు మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో గ్రామ సభలు నిర్వహించి ఈ పంట నమోదు ముసాయిదా జాబితాను సామాజిక తనిఖి కొరకు రైతు సేవా కేంద్రాలలో ప్రదర్శించడం జరుగుతుందని తెలిపారు రైతులందరూ ఆ జాబితా లో ఏవైనా చేర్పులు మార్పులు ఉన్నట్లయితే ఈనెల 18వ తేదీ లోపు సంబంధిత గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలిపినట్లైతే విచారించి సరి చేయడం జరుగుతుందని తెలిపారు అనంతరం గ్రామ వ్యవసాయ సహాయకులు ఈ పంట నమోదు ముసాయిదా జాబితా మొత్తము చదివి వినిపించడం జరిగింది ముసాయిదా జాబితాను రైతు సేవా కేంద్రం దగ్గర కూడా ప్రదర్శించడం జరిగింది అనంతరం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పావలి శ్రీనివాసులు గ్రామ వ్యవసాయ సహాయకులు పి. రవి శారదా పర్వీన్ బోయమడుగుల ఎంపిటిసి తిరుపతి రెడ్డి మరియు గ్రామంలోని రైతులు పాల్గొన్నారు






On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర







- ప్రజలను భాగస్వామ్యం చేయండి.
- చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచండి
- స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, మార్చి 11:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర ప్రదేశ్ గా అభివృద్ధి చేయుటకు స్వచ్ఛతా ఉద్యమాన్ని చేపట్టారని, అ దిశగా ప్రతి మూడ వ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర డే" కార్యక్రమాలను నిర్వహించ డం జరుగుచున్నవని, మార్చి 15వ తేదీ శని వారం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియం త్రణ ఇతి వృతంగా జరగబోవు స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని , చెత్త నుండి సంపద దిశగా విశాఖను అభివృద్ధి పరచాలని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ జీవీఎంసీ అధికారులకు ఆదేశించా రు. మంగళవారం ఆయన జీవీఎంసీ కార్పొరే టర్లు ,అధికారులతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో స్వచ్ఛ విశాఖ కార్యక్ర మాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ముందుగా జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి. నరేష్ కుమార్ వివరించిన వేస్ట్ మేనేజ్మెంట్, పారిశు ధ్య పనుల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, వ్యర్థాల విభజన, సేకరణ, తరలింపు పనితీ రును, నీటి సరఫరా విభాగం ప్రాజెక్టు పర్యవేక్షక ఇంజనీర్ కె వి యన్ రవి యు జి డి సివరేజ్ నెట్వర్క్ కవ రేజ్, వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ నిర్వహణ తదితర అంశాలపై వివరించిన పవర్ పాయింట్ ప్రజెంటే షన్ను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ తిల కించారు. చైర్మన్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని భాగస్వామ్యం చేయాలని, ఈ కార్యక్రమాలకై ప్రత్యేకంగా ప్రతి డిపార్ట్మెంట్ నుండి జిల్లా స్థాయిలో నోడల్ అధికారులను కూడా ఏర్పాటు చేయడమైనద న్నారు. విశాఖ నగరంలో వేస్ట్ మేనేజ్మెంట్, పారిశుద్ధ్య నిర్వహ ణ కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యత నివ్వాలని, భవిష్యత్తు కార్యాచరణ దిశగా సస్టైనబు ల్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రామాణికంగా త్రీ ఆర్ సెంటర్లను పూర్తి స్థాయిలో నిర్వహించాలన్నారు. ఈ-వేస్ట్, పేపర్, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా ఆర్థిక అభివృద్ధిని పెంచుకోవచ్చున్నారు. సి అండ్ డి వేస్ట్ ప్లాంట్ ను వినియోగంలోనికి తీసుకురా వాలన్నారు. ఇంటింటి నుండి విభజించిన వ్యర్థాల సేకరణ, వాహనాల ద్వారా తరలింపు, వాటి బరువు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షిం చాలని, అలాగే మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎం ఆర్ ఎఫ్) కేంద్రాలను ప్రారంభించాలని, నగరంలో పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా విశాఖ నగరం మరింత సుందరంగా అభి వృద్ధి చెందడమే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుండి పెట్టుబడులు వచ్చి రాష్ట్రం ఆర్థి కంగా అభివృద్ధి చెందుతుందన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం పరిశుభ్రతతో నిర్వ హించాలని లేకపోతే ప్రజల ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందని, పారిశుధ్య నిర్వహణ పనుల కు, అపరిశుభ్ర ప్రదేశాలను గుర్తించేందుకు ప్రత్యేకంగా డ్రోన్ సర్వేల ప్రక్రియకు ప్రణాళికలను చేపట్టాలని అదనపు కమిషనర్ సోమన్నారా యణకు చైర్మన్ సూచించారు. లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ దిశగా 3 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల కొరకు, మొబైల్ టాయిలెట్లు,బాతింగ్ క్యూబి కల్స్, అదనంగా పబ్లిక్ టాయిలెట్లు ఏర్పాటు కొరకు ప్రణాళికలను చేపట్టామన్నారు . నగరం లో ఉన్న ప్రజా మరుగుదొడ్లను మెరుగుపర చాలని, అదనపు మరుగుదొడ్ల కొరకు ప్రతిపా దనలను సమర్పించాలని ప్రధాన వైద్యాధికారికి చైర్మన్ ఆదేశించారు. నిత్యం జిందాల్ పవర్ ప్లాంట్ నుండి వస్తున్న ఎంత యాష్ ను ల్యాండ్ ఫిల్ చేస్తున్నారని ఆ సంస్థ ప్రతినిధి సతీష్ ను అడిగి తెలుసుకుని, సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ పై ప్రత్యేక పర్యవేక్షణ జరపాలని ప్రధాన ఇంజనీర్ శివ ప్రసాదరాజుకు చైర్మన్ ఆదేశించారు. అనం తరం గాజువాక గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ వలన ఆ ప్రాంత ప్రజల ఆరోగ్యాలకు ముప్పు కలుగు తున్నందున అక్కడ నుండి తరలించాలని కా ర్పొరేటర్ గంధం శ్రీనివాసరావు చైర్మన్ ను కోర గా, "డంప్ యార్డ్ ఫ్రీ స్టేట్" గా రాష్ట్రాన్ని అభి వృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళి కలను చేపడుతున్నారని, డంప్ యార్డ్ ప్రాం తాలు అన్నిటిని కూడా గ్రీన్ స్పేస్ లు గా పచ్చద నంతో మలిచేందుకు రానున్న రోజుల్లో ప్రక్రియ జరుగనున్నదని చైర్మన్ తెలిపారు. దేశంలోనే 4వ పరిశుభ్ర నగరంగా ఉన్న విశాఖ నగరాన్ని 2024 స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకింగ్లో ప్రథమ స్థానం సాధనకు ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, ము ఖ్యంగా ప్రజలు సహకరించాలని, జివిఎంసి యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ విజ్ఞప్తి చేశారు. అనంతరం పాత్రికేయ సమావే శం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం టౌన్ కొత్త రోడ్డు వద్ద ఉన్న సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ను, ల్యాబ్ ను పరిశీలించి శుద్ధి చేసిన నీటిని తనిఖీ చేసారు. అనంతరం కాపులుప్పా డ డంపింగ్ యార్డులో నున్న జిందాల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన అనంతరం పవర్ పా యింట్ ద్వారా జిందాల్ ప్రతినిధులు వివరించిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంత రం బయోమైనింగ్ యార్డులో సుమారు 8 ఎకరాల్లో 4000 పండ్ల మొక్కలతో ప్రారంభించి న స్థలంలో చైర్మన్ మొక్కలను నాటి ఈ ప్రదేశం కాలుష్య నివారణకు దిక్సూచిగా, పచ్చదనాన్ని పెంపొందిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా ఈ బయో మైనింగ్ యార్డ్ గ్రీన్ స్పేస్ గా నిలిచిందని ప్రశం సించారు.



ఈ కార్యక్రమాలలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జునరావు,టిడిపి ఫ్లోర్ లీడర్ పీల శ్రీనివాసరావు జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ బిశెట్టి వసంత లక్ష్మి, బిజెపి ఫ్లోర్ లీడర్ గంకల కవిత, పలువురు కార్పొరేటర్లు, జీవీఎం సీ అదనపు కమిషనర్లు డి.వి. రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ,, పర్యవేక్షక ఇంజనీర్లు, డిడిహెచ్ ఎం.దామోదర రావు, కార్యనిర్వాహక ఇంజనీ ర్లు, సహాయ వైద్యాధికారులు, శానిటరీ సూప ర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల బియ్యంపై అక్రమార్ధుల్లా కన్ను





**గాజువాక :పెన్ పవర్, మార్చి 11:** పెదగంట్యాడ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్లో హార్బర్ ఏసిపి కాళిదాస్ పత్రికా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ నెల నుంచి అక్రమ పిడిఎఫ్ రైస్ రవాణా ని అరికట్టేందుకు పోలీసులు నడుం బిగించారని,

ముగ్గురిపై కేసు నమోదు వారు వద్ద నుంచి 5 టన్నుల పేదల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు

పౌర సరఫరాలకు సంబంధించిన బియ్యాన్ని కొని అక్రమార్గాన అమ్ముతున్న వ్యక్తులపై నిఘా పెడతామన్నామని, పేదల బియ్యాన్ని క్రయవిక్రయాలు చేసినవారు శిక్షార్హులని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

న్యూ ఫోర్ట్ సీఐ కామేశ్వరరావు , మరియు సిబ్బంది పాల్గొన్నారు...

# శిరీష గారూ ...జనరల్ నియోజకవర్గంలో మీకు సీటు ఇస్తారా:ఆదివాసి పార్టీ

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 11:**శిరీష గారూ జనరల్ నియోజకవర్గంలో మీకు సీటు ఇస్తారా,మిమ్మల్ని గెలిపిస్తారా అని భారత్ ఆదివాసి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవిని ఉద్దేశించి అన్నారు.రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి మంగళవారం అసెంబ్లీ సమావేశాలలో మాట్లాడుతూ గిరిజనేతరులకు ఏజెన్సీలో గ ృహాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం దారుణమైన విషయం.గతంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీకి చెందిన ఏడుగురు ఆదివాసీ ఎమ్మెల్యేలు ఏజెన్సీలో గిరిజనేతరులు ఇళ్లు నిర్మించుకోవడానికి ఒకటిన్నర సెంట్ల భూమిని ఇవ్వాలని ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ వ్రాసారు.మొన్నటికి మొన్న శాసనసభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు 1/70 చట్టాన్ని సవరించాలన్నారు.అయ్యన్న వ్యాఖ్యలకు వ్యతిరేకంగా రాష్ట్రంలో ఏజెన్సీ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది.గిరిజనేతరులు మాట్లాడితే ఆదివాసీలు వ్యతిరేకిస్తున్నారని,ఆదివాసీ ఎమ్మెల్యేలతో మాట్లాడిస్తున్నారని,భూబదాలయింపు నిషేధ చట్టాలైన 1/70,1/59 అని చెప్పడం కూడా ఎమ్మెల్యే శిరీషదేవికి చేతకావడం లేదు, గిరిజనేతరులు ఇచ్చిన ప్యాకేజీ తీసుకుని, వారిచ్చిన స్క్రిప్ట్ ను చదువుతున్నారంటేనే అమెకు ఆదివాసీ చట్టాలపైన కనీస అవగాహన లేదని అర్థం చేసుకోవాలని,భూబదాలయింపు నిషేధ చట్టం(ఎల్ టిఆర్ఏక్ట్) బ్రిటీష్ హయాంలో 1917 లోనే తీసుకొచ్చారని, 1959,1970 ముందు నుండే భూబదాలయింపు నిషేధచట్టం ఉందన్న విషయం తెలుసుకోవాలని,ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతంలో గిరిజనేతరులకు సూది మోపేంత స్థలం కూడా ప్రభుత్వం కేటాయించడానికి లేదు,అసలు ఐదో షెడ్యూల్డ్ ప్రాంతంలో ప్రభుత్వం కూడా నాన్ ట్రైబలే,ఇలాంటి ప్రజాప్రతినిధులు వల్లనే గిరిజనేతరులు ఐదవ షెడ్యూల్డ్ ప్రాంతాన్ని ఆక్రమించ్నికొంటున్నారని,ఎమ్మెల్యే శిరీషాదేవి తాను అసెంబ్లీలో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.



## విశాఖ ప్రజల మద్దతు తో పోర్టు హాస్పిటల్ ను కాపాడుకుందాం



**విశాఖ ఉత్తరం, పెన్ పవర్, మార్చి 11 :**పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలని రిలే నిరాహారదీక్షలు 162వ రోజు సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి బి.జగన్ దీక్ష లో కూర్చున్న వారికి పూల్ దండలు వేసి ప్రారంబించారు మా ట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధి అవ్వ డానికి పోర్టే కారణం, వేల కోట్లు రిజర్వ్ ఫ్రెండ్స్ ఉన్నా యి. విశాఖ జిల్లాలో ఉన్న అన్ని సంఘాల్ని మ ద్దతుని కూడగడతాం. ఇతర పబ్లిక్ సెక్టార్, అ సంఘటిత కార్మిక సంఘాలను మద్దతు కూడ గట్టేందుకు కృషి చేస్తాం.పోర్టు ల్యాండ్ లార్డ్ బ్యాంకులో తనకా పెట్టి అప్పులు తీసుకొచ్చి పెడతారు. డబ్బులు ఎవరు పెట్టరు అటువంటి ది మన పోర్ట్ దగ్గరే సొంత నిధులు వేల కోట్లు ఉన్నాయి. ఈరోజు విశాఖపట్నం అభివృద్ధి అ వ్వడానికి పోర్టు చాలా కీలకమైంది ప్రారంభం ఒకప్పుడు చిన్న గ్రామంలో ఉండే విశాఖను ఈరోజు మహానగరంగా పెరగడానికి పోర్టే కార ణం. ఈ సంవత్సరం 800 కోట్లు,గత ఏడాది 386 కోట్లు లాభాలతో నడుస్తుంది. ప్రస్తుతం కూడా 171.42కోట్లు వివిధ పన్నుల రూపంలో కట్టడం జరుగుతుంది. పోర్ట్ రక్షించుకునే వరకు పోరాటం కొనసాగుతున్న తెలుపుతున్నారు.

ఈ దీక్ష లో జె.సత్యనారయణ, సిహెచ్ నాయు డు, ఎల్లారావు,రాజు గోపాల్, గణేషు, శ్రీనివా సు, పైడిరాజు, శంకర్రావు ,నుకరాజు, రాఘవు లు తదితరులు పాల్గొన్నారు.

## డింగి రాయి గ్రామంలో పశు వైద్య శిబిరం



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి 11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతీ డింగి రాయి గ్రామంలో పశు వైద్యులు డాక్టర్ యు.రాజశేఖర్ ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరాన్ని నిర్వహించటం జరిగింది. ఈ వైద్య శిబిరంలో 150 ఆవులకు ఎఫ్ఎండి వ్యాక్సిలేషన్ వేయటం జరిగింది. అలాగే 80 మేకలకు గొర్రెలకు డివామింగ్ టీకాలు వేయడం జరిగింది. పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్లు అర్జున్, బేర బాలయ్య, సన్యాసిరావు, గాంధీ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని అవమానించడం బాధాకరం

- గాజులు, వైన్ సీసాలు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కట్టడం ఏమిటి?
- ఇది హేయమైన చర్య దీన్ని ఖండిస్తున్నాం
- జిల్లా వైసీపీ కోశాధికారి కుందేరి రామకృష్ణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, మార్చి11:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కేంద్రంలో ఉన్న ప్రజానేత దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కొంతమంది అపరిచిత వ్యక్తులు గాజులు వైన్ సీసాలు, ఇతర చెత్తాచెదారరం తో వైయస్ జగన్మోహన్ రెడ్డి అభిమానులను కించపరిచే విధంగా విగ్రహం యొక్క చేతికి కట్టడం హేయమైన చర్య అని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ కోశాధికారి దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ అన్నారు.మంగళవారం ఆయన కాంస్య విగ్రహానికి కట్టి ఉంచిన చెత్తాచెదారాన్ని తొలగించారు. అనంతరం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ప్రజలందరూ మెచ్చే నాయకుడు, ప్రజా సంక్షేమ ప్రదాత,ఎన్నో సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టిన మంచి మనసున్న గొప్ప నాయకుడి విగ్రహంపై ఉన్న చేతి పై ఈ విధంగా కట్టడం చాలా దుర్మార్గమని, ఇటువంటి దుశ్చర్యకు పాల్పడటం బాధాకరమని, దీనిపై జీకే విధి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి సీసీ ఫుటేజ్ ఆధారంగా ఎవరైతే ఈ విధంగా ప్రవర్తన చేశారు వారిపై తగు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ కోరుతామని ఆయన తెలిపారు.

## టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ: క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి



**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 11**: తూర్పు నియోజకవర్గం 13వ వార్డు లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు, వెలగపూడి రామకృష?బాబు ఆదేశాలు మేరకు వార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు క్లస్టర్ ఇంచార్జి తురకపూడి బాలస్వామి. లక్ష్మీపార్వతి నగర్ కనకమాలక్ష్మి నగర్ పాండురంగపురం జై భీమ్ నగర్ ప్రాంతాలలో బూత్ కన్వీనర్లు సభ్యత్వ కార్డ్ లను పంపిణి చేసారు.కార్యక్రమంలో ఓశెట్టి గురుమూర్తి, ఎస్ కె పీరుబాబు,నెల్లి అప్పారావు, చింతలపూడి నాగేశ్వరావు, పాల్గున్నారు,

## పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవం




**గాజువాక :పెన్ పవర్ , మార్చి 11:** శ్రీ పైడిమాంబ ఆలయం నందు పెదమడక శివారు గ్రామంఅగనంపూడి ఆర్ హెచ్ సి-2 ఆరాధ్య దేవత శ్రీ పైడిమాంబ అమ్మవారి జాతర మహెూత్సవం గోడ పత్రిక పెదమడక గ్రామ పెద్దల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు . మార్చి 10 తారీకు నుండి 18 తేదీ వరకు జాతర , అమ్మవారి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 18 వ తారీఖున అమ్మవారు అనుపు కార్యక్రమం నిర్వహించినట్టు. జాతరలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు ఏర్పాటు చేశామని భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజాదికాలు నిర్వహించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ,అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి సాంస్కృతి కార్యక్రమాల్లో , జాతర మహెూత్సవంలో పాల్గొనాలని భక్తులను , గ్రామస్తులను కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రెసిడెంట్ విందుల నారాయణరావు, విందుల సతీష్, మోటురు రమణ,మజ్జి శ్రీను, గంతకోరు అప్పారావు, అమరపిన్ని వరహలరావు,కరణం సన్నీ,కాయల నరసింగరావు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు యాజమాన్య హక్కులు కల్పించాలి

- ఇనాం భూ సమస్యతో రైతులకు ఇక్కట్లు
- పరిష్కారానికి సమావేశం ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వం చొరవ తీసుకోవాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా



**భీమిలి, పెన్ పవర్, మార్చి 11 :**
భీమిలి నియోజవర్గంలోని ఇనాం భూములపై రైతులకు యాజమాన్య హక్కులు కల్పించేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని భీమిలి ఎమ్మె ల్యే గంటా శ్రీనివాసరావు కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ అనేక ఏళ్లుగా ఈ భూముల్లో రైతులు అనుభవంలో ఉన్నప్పటి కీ పిల్లల పెళ్లిళ్లు, చదువులకు ఉపయోగపడడం లేదన్నారు. ప్రభుత్వ జోక్యం చేసుకుని ఇనాం సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారాన్ని చూపిస్తే రైతులకు యాజమాన్య హక్కులు లభిస్తాయని తెలిపారు. దీని కోసం ఇప్పటికే రెవిన్యూ మంత్రి తో చర్చించానని, అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి ఇనాం భూ సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలు విధిగా సమయపాలన పాటించాలి

ఐసిడిఎస్ సిడిపిఓ ఎ. లక్ష్మీదేవి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్,మార్చి 11:** అంగన్వాడీ కార్యకర్తలు సమయపాలన పాటించాలని గూడెం కొత్తవీధి మండల ఐసిడిఎస్ సిడిపిఓ ఏ.లక్ష్మీదేవి సూచించారు. మంగళవారం సిడిపిఓ ఆధ్వర్యంలో ప్రాజెక్ట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు అంగన్వాడీ కేంద్రంలో ఉండాలని, పిల్లల బరువులు, ఎత్తులు కరెక్టుగా తూచి,కోలచి రిజిస్టర్ లో నమోదు చేయాలని,ప్రీ స్కూల్ కు పిల్లలు అందరూ అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పిల్లలందరికీ ప్రీ స్కూల్ విద్యను అందించాలని, మెనూ కచ్చితంగా పాటించాలని సూచించారు. తక్కువ బరువు ఉన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గర్భవేతులు డెలివరీ సిద్ధంగా ఉన్న వారిని బర్త్ వెయిటింగ్ హెూమ్ కి తరలించారని సూచించారు. లబ్ధిదారులందరికీ టి హెచ్ ఆర్ సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు వలసమ్మ, మోహిని, కృష?కుమారి,రామలక్ష్మి అంగన్వాడీ కార్యకర్తలు, సహాయక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నా ణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలి





విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

**క్రైమ్ బ్యూరో,పెన్ పవర్, విజయనగరం మార్చి 11.** :జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మార్చి 11న పరిశీలించి, అభివృద్ధి మరియు మరమ్మత్తు పనులను నా ణ్యతతో అభివృద్ధి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లా పోలీసు కార్యాలయ భవనంపై వర్షాలు కారణంగా వచ్చే లీకేజీలను నియంత్రించేందుకు చేపట్టినమరమ్మ త్తు పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వర్షపు నీరు స్లాబ్లోకి దిగి పోకుండా చేపట్టిన చర్యలను అధికారులను,టెక్నీషియ న్స్ ను అడిగి తెలుసు కున్నారు. మరమ్మత్తు పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. పోలీసు కార్యాలయం లోగల వీడియో కానారేన్సులో చేపడుతున్న అభివృద్ధి పనులను జిల్లా ఎస్పీ పరిశీలించారు. వీడియో కానారేన్సు హాలుకు సీలింగును ఏ ర్పాటు చేయాలని, ఇతర మరమ్మత్తు పనులను చేపట్టి, త్వరితగతిన వీడియో కానారేన్సు హా లును వి.సి.లు నిర్వహించేందుకు అందుబా టులోకి తీసుకొని రావాలన్నారు. అనంతరం, పోలీసు కార్యాలయ ప్రాంగణ పరిసరాలను పరిశీలించి, భవనం చుట్టూ కూడా అవసరమైన ప్రాంతాల్లో మరమ్మత్తులు చేయాలన్నారు. పోలీ సు కార్యాలయ ప్రాంగణంలోగల కమాండ్ కంట్రో ల్, కో-ఆపరేటివ్ బిల్డింగును కూడా జిల్లా ఎస్పీ పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతా ల్లో అమర్చిన సిసి కెమెరాలను కమాండు కంట్రోల్క అనుసంధానం చేయాలన్నారు. నేర నియంత్రణ, కేసుల ఛేధనకు సిసి ఫుటేజులను పెద్ద టివిల్లో పరిశీలించే విధంగా కమాండు కం ట్రోల్ రూంలో పెద్ద ఎల్.ఈ.డి. టెలి విజన్లును ఏర్పాటు చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.జిల్లా ఎస్పీ వెంట అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీని వాసరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్. వి.ఆర్.కే.చౌదరి, మహిళా పిఎస్ సిఐ ఈ.నర్సిం హమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్ ఎన్.గోపాలనా యుడు, ఆర్ఎస్ఐ వర ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రంపచోడవరం ఎమ్మెల్యే శిరీషదేవి వ్యాఖ్యలు వెనక్కు తీసుకోవాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, మార్చి 11.** రాష్ట్ర శాసనసభలో చోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి గిరిజనేతరులకు అనుకూలంగా మాట్లాడిన మాటలు వెనక్కు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో రాజ్యాంగబద్ధంగా ఎన్నికైనట్టువంటి గిరిజన ఎమ్మెల్యే గిరిజన ప్రాంతంలో బ్రతుకుతున్న గిరిజనేతరులకు ఇల్లులు మంజూరు చేయాలని అసెంబ్లీలో మాట్లాడడం రాజ్యాంగం గిరిజనులకు కల్పించిన చట్టాలు,హక్కులను భంగం కల్పించడమే అని, ఇది గిరిజనులకు అవమానకరమని అన్నారు. ప్రభుత్వ విధానం వల్ల గిరిజన చట్టాలు, హక్కుల కనుమరుగవుతున్న సందర్భంలో గిరిజన హక్కుల రక్షణ కోసం కృషి చేయక గిరిజన ఎమ్మెల్యే అయ్యుండి అసెంబ్లీలో ఇటువంటి వ్యాఖ్యలు చేయడం దారుణం అన్నారు. గత నెల అసంబ్లీ స్పీకర్ అయ్యన పాత్రుడు వ్యాఖ్యలు, నేడు శిరీష దేవి వ్యాఖ్యలు చూస్తుంటే కూటమి ప్రభుత్వం ప్రణాళిక ప్రకారం ప్రకటనలు చేయిస్తూ, గిరిజనుల హక్కులను హరిస్తుందని అనుమానం వ్యక్తం చేశారు. గిరిజన చట్టాలు, హక్కులపై ఎటువంటి గౌరవం ఉన్న కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి అసెంబ్లీలో ప్రకటన చేయాలనీ, ఇటువంటి వ్యాఖ్యలు చేసిన ప్రజా ప్రతినిధుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే తన మాటలను వెనక్కు తీసుకోకుంటే భవిష్యత్తులో జరిగే ఉద్యమాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

## పాఠశాల విద్యార్థులకు కంటి వైద్య సేవలు అనంతరం కంటి అద్దాలు ఉచితంగా పంపిణీ



**అనంతగిరి పెన్ పవర్ మార్చి 11.** కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించిన వైద్య రాలు కే. లక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు పాల్గొని మాట్లాడుతూ అనంతగిరి మండలంలో 14 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, విద్యార్థులతో పాటు గిరిజనులకు కూడ కళ్ళద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, సుమారుగా 3 వేల మందికి కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగిందని, మండలంలో కంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు ఆనంత గిరి ప్రైమరీ హెల్త్ సెంటర్ లో కంటి వైద్య సేవలు పొంది వైద్యురాలు సూచనలు మేరకు కంటి అద్దాలు పొందగలరని ఆయన అన్నారు. అలాగే కొత్తవలస గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి అవసరమైన విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొర్రా అప్పలస్వామి, మండ్య కెడ్డి సుబ్బారావు, ప్రధాని సొమర, ఎస్. సింహాచలం, ఆశా వర్కర్ పి. లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం స్వాధీనంలో హయగ్రీవ భూములు






### సుదీర్ఘపోరాటానికి తెరదించిన ప్రభుత్వం

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం మార్చి 11**:రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎండాడ లో ఉన్న హయగ్రీవ భూముల లను ప్రభుత్వ అధికారులు స్వాధీన పరుచుకున్నారు.ఎండాడలో హయగ్రీవ డెవలపర్స్కు కేటాయించిన 12ఎకరాల 51 సెంట్ల భూమిని రద్దు చేస్తూ ప్రభుత్వంజీవో జారీచేసింది. ఓల్డేజ్ హెూం నిర్మాణంపేరుతో భూమిని తీసుకుని తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసినట్టువిచారణలో వెల్లడైంది.దీంతో వెంటనే ఈ భూమినీ స్వాధీనం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ కు రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్పి సిసోడియా.
ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు రూరల్ తహసిల్దార్ పాల్ కిరణ్ తమ సిబ్బందితో కలిసి ప్రభుత్వ భూమిగా నిర్ధారణచేస్తూ బోర్డులు పాతి చుట్టూ కంచెను ఏర్పాటు చేశారు.హయగ్రీవ భూముల పరిరక్షణ ఆరిలోవ సిఐ మల్లేశ్వరరావు తమ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నారు.

## జనసేన పార్టీ ఆవిరావే దినోత్సవ ఏర్పాట్ల పరిశీలన

సాంస్కృతిక కార్యక్రమాలపై సమీక్షించిన డాక్టర్ వంపూరు గంగులయ్య





**స్టాప్ రిపోర్టర్, పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్, మార్చి 11:** జనసేన పార్టీ 12వ ఆవిరావే దినోత్సవ కార్యక్రమాలు ఈనెల 14వ తారీఖున పిఠాపురం సమీపంలోని చిత్రాడాలో ఘనంగా నిర్వహించడానికి జనసేన పార్టీ నాయకత్వం సన్నాహాలు చేస్తుంది. ఇందులో భాగంగా అరకు పార్లమెంట్ పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య సాంస్కృతిక విభాగాన్ని పర్యవేక్షిస్తున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా అంతర్రాష్ట్ర నృత్య కళారూపాలు, సంప్రదాయ సంగీతంతో ప్రముఖ రాష్ట్ర కళాకారుల చేత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణ గురించి డాక్టర్ వంపూరు గంగులయ్య సమీక్షించారు. జనసేన పార్టీ అగ్రనాయకత్వంతో సమావేశమయ్యారు. వారి నుండి పలు సూచనలు సలహాలు స్వీకరించారు. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్, హరి ప్రసాద్, వీర మహిళలు తదితరులతో భేటీ అయ్యారు.

# పార్టీ విధేయులకు పెద్ద పీట

**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:** సస్పెన్స్ వీడిపోయింది. దాదాపు నెల రోజులుగా టీడీపీ నుండి ఎవరు ఎమ్మెల్సీలు అవుతారంటూ జరుగుతున్న చర్చకు తెరపడింది . కావలి గ్రీష్మ, బీద రవిచంద్ర, భీటీ నాయుడు పేర్లను టీడీపీ తరపున ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సి అభ్యర్థులు గా ప్రకటించారు చంద్రబాబు నాయుడు. మొత్తం ఐదు సీట్లు ఖాళీ అవగా మూడు టిడిపి, ఒకటి జనసేన, మరొకటి బిజెపి తీసుకున్నాయి. జనసేన తరపున ఇప్పటికే కొణిదెల నాగబాబు నామినేషన్ వేశారు. టిడిపి నుంచి చాలామంది ఆశావహులు పోటీపడినా చంద్రబాబు మాత్రం పై ముగ్గురికే ఎమ్మెల్సి లుగా స్థానం కల్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ ప్రతిభా భారతి కుమార్తె గా 2017లో టిడిపిలో చేరిన కావలి గ్రీష్మ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గా, రాజాం నియోజకవర్గం ఇన్చార్జిగా పనిచేశారు. 2022లో ఒంగోలులో జరిగిన మహానాడు వేదికపై అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేస్తూ గ్రీష్మ ఇచ్చిన స్పీచ్ టిడిపి క్యాడర్లో జోష్ నింపింది. అలాగే పార్టీ అధిష్టానం దృష్టిలో ఫైర్ బ్రాండ్ గా ఒక గుర్తింపుని తీసుకొచ్చింది. “మిస్టర్ సీయం “ అంటూ జగన్ పై ఆమె విరుచుకుపడిన తీరు ఆమెను ఒక లీడర్ గా చాలామంది దృష్టిలో పడేలా పడేలా చేసింది. పార్టీ అధికారంలోకి రాగానే ఆమెకు కీలక పదవి గ్యారెంటీ అని అందరూ భావించారు. ఫైర్ బ్రాండ్ ఇమేజ్ కి తోడు మహిళా, దళిత అనే అంశాలు కూడా దృష్టిలో పెట్టుకుని చంద్రబాబు ఎమ్మెల్సీ స్థానాన్ని గ్రీష్మ కు కేటాయించారు. బెందుల తిరుమల నాయుడు అలియాస్ బీటీ నాయుడు ఉమ్మడి కర్నూలు జిల్లాకు జుమల దిన్నె గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు. 1994లో టిడిపిలో చేరిన బీటీ నాయుడు 1996 నుండి మూడు సార్లు రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశాడు. కడప అనంతపురం పార్లమెంటు నియోజకవర్గాల ఇన్చార్జిగా పనిచేసిన నాయుడు 2009, 2014 ఎన్నికల్లో కర్నూలు నుండి లోక్ సభకు పోటీ చేసి ఓడిపోయాడు. అయినా పార్టీ కి ఆయన చేసిన సేవలను గుర్తించిన చంద్రబాబు 2019లో టిడిపి నుండి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. ఇప్పుడు మరోసారి దాన్ని కంటిన్యూ చేస్తూ శాసనమండలికి ఎంపిక చేశారు తొలిసారిగా ఛాన్స్ దక్కించుకున్నారు గ్రీష్మ. ఆమె తల్లి ప్రతిభాభారతి సీనియర్ నేత. 1983 నుంచి 1999 వరకు వరుసగా ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చారు. ఉమ్మడి ఏపీ శాసనసభ మహిళా స్పీకర్ గా గుర్తింపు దక్కించుకున్నారు. అయితే ఆమె 2004, 2009, 2014లో ఓడిపోతూ వచ్చారు. అందుకే చంద్రబాబు 2019, 2024 ఎన్నికల్లో ప్రతిభా భారతికి ఛాన్స్ ఇవ్వలేదు. అయితే తన బదులు కుమార్తె గ్రీష్మకు అవకాశం కల్పించాలని ఆమె చాలాసార్లు కోరారు. ఇప్పుడు ఎమ్మెల్సీ రూపంలో అవకాశం కల్పించారు చంద్రబాబు. 2019లో వైసీపీఅధికారంలోకి వచ్చింది. తెలుగుదేశం పార్టీ నేతలపై విరుచుకుపడేది. ఆ సమయంలోనే టిడిపి మహానాడు తో పార్టీ శ్రేణులు యాక్టివ్ అయ్యాయి. ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసిన మహానాడు టిడిపి పరిస్థితిని మార్చింది. మహానాడు వేదికగా కావలి గ్రీష్మ ప్రసంగం ఆకట్టుకుంది. ఏకంగా ఆమె తొడగొట్టి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గట్టి సవాల్ చేశారు. మండలి లో అటువంటి ఫైర్ బ్రాండ్ మహిళా నేత ఉండాలని చంద్రబాబు భావించారు. అందుకే ఎమ్మెల్సీగా ఛాన్స్ ఇచ్చినట్లు తెలుస్తోంది..ఉమ్మడి నెల్లూరు జిల్లా ఇసుకపల్లె గ్రామానికి చెందిన బీద రవిచంద్ర యాదవ్ యాదవ్ కు బీసీ నాయకుడుగా మంచి గుర్తింపు ఉంది. నెల్లూరు జిల్లా టిడిపి అధ్యక్షుడిగా, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షుడిగా, ఆంధ్రప్రదేశ్ ఆక్వా అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం రవి చంద్రకు ఉంది. 2015లో తొలిసారి ఎమ్మెల్సీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో సోమిరెడ్డి,నారాయణ లాంటివారు ఉన్నా పార్టీ వ్యవహారాలు రవిచంద్రకే అప్పగించేవారు. ఆనం రామనారాయణ రెడ్డి పార్టీలో చేరాక మాత్రం వారిరువురి మధ్య అంతగా పొసగడం లేదన్న వార్తలు ఉన్నాయి. అయితే అటు చంద్రబాబు ఇటు లోకేష్ ఇద్దరికీ సన్నిహితుడు కావడం 1999 నుండి పార్టీని అంటి పెట్టుకుని ఉండడం బీద రవిచంద్ర కు కలిసి వచ్చింది. దానితో చంద్రబాబు పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బీద రవిచంద్ర ను ఎంపిక చేశారు. ఈసారి మూడు స్థానాలను వెనుకబడిన బలహీన వర్గాలకే కేటాయించాలని చంద్రబాబు భావించడంతో దళిత బిసి వర్గాల నుండి అభ్యర్థులను ఎంపిక చేసినట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# మూడో సంతానం, ఆవు దూడ ఆర్ధిక సాయం

# విజయనగరం ఎంపీ సంచలన నిర్ణయ్

**విజయనగరం, మార్చి 11, పెన్ పవర్::** విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు సంచలన నిర్ణయం తీసుకు న్నారు. ఇటీవల జనాభా పెరుగుదల కోసం అందరూ ప్రయత్నించాలని, ఎక్కువమంది పిల్లల్ని కనాలని పిలుపునిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో ఎంపి కలిశెట్టి ఆ దిశగా ప్రజలను ప్రోత్సహించేందుకు అడుగులు వేశారు. మూడవ బిడ్డకు జన్మనిచ్చిన మహిళలకు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు తెలిపారు. తన విజయనగరం పార్లమెంట్ పరిధిలో ఎవరైనా మూడో బిడ్డకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు కల్పిస్తానని ప్రకటించారు. మూడో బిడ్డ.. ఆడపిల్ల అయితే 50వేలు ఇస్తానని, మగ బిడ్డ పుడితే ఆవు, దూడ ఇస్తానని ప్రకటించారు. తనకు ప్రతినెల 3 లక్షల వరకు జీతభత్యాలు వస్తాయని ఆ మొత్తం నగదు ఈ తరహా ప్రోత్సాకానికే ఇస్తానని తెలియజేశారు. ఇది కేవలం తాను ఎంపీ పదవి ఉన్నంత వరకే కాదని శాశ్వతంగా కొనసాగిస్తానని అన్నారు. ఎంపీ కలిశెట్టి తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు జిల్లా వాసులు. తన తల్లి నేర్పిన సంస్కారంతో ప్రజలకు సేవ చేస్తున్నానని, తనకు ఆరుగురు అక్కచెల్లెళ్లు, ఒక కుమార్తె ఉన్నారని తెలిపారు. తన కుటుంబంలో ఇంత మంది మహిళలు ఉండటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని, వారు తన పట్ల చూపిస్తున్న ప్రేమాభిమానాల వల్లే మహిళల కోసం ప్రత్యేకంగా ఈ నిర్ణయం తీసుకున్నానని అన్నారు. తొలిసారి ఎంపీగా ఎన్నికైన కలిశెట్టి అప్పలనాయుడు అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తున్నారు. ఢిల్లీలో తన క్వార్టర్స్ నుంచి పార్లమెంట్ వరకు సైకిల్‌పై ప్రయాణం చేసి అందరి దృష్టి ఆకర్షించారు. డిల్లీలో పెరుగుతున్న వాయు కాలుష్యము తగ్గించాలంటే అందరూ సైకిళ్లు లేదా కాలుష్యం విడుదల కాని విధానాలను వినియోగించాలని కోరారు. అంతే కాకుండా తెలుగు భాష పరిరక్షణ కోసం పలు కార్యక్రమాలు చేపట్టారు. ఇటీవల ప్రయాగరాజ్‌లో జరిగిన మహ కుంభమేళాలో తెలుగు వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్‌ను కోరి తెలుగువారి సౌకర్యాల కోసం కృషి చేశారు. ఇప్పటివరకు డిల్లీలో జరిగిన పార్లమెంట్ సమావేశాలకు ఒక్క రోజు కూడా గైర్హాజరు కాకుండా క్రమం తప్పకుండా అన్ని సమావేశాలకు హాజరై పూర్తిస్థాయి హాజరు కనబరిచిన ఎంపీగా రికార్డ్ సృష్టించారు. ఇలా అనేక వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళ్తూ పలువురి మన్ననలు పొందుతున్నారు.

# ఇక కొడాలి నాని వంతు..



**విజయవాడ, మార్చి 11, పెన్ పవర్:**ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఒక్కటే చర్చ. అదే కొడాలి నాని అరెస్ట్ ఎప్పుడు. అటు టీడీపీ క్యాడర్‌లో..ఇటు ప్రజల్లో ఇదే హాట్ టాపిక్‌గా కొనసాగుతూ వచ్చింది. ఇదే రోలో వల్లభనేని వంశీ పేరు కూడా వినిపించేది. కట్ చేస్తే 15 రోజుల కిందే ఆయన అరెస్ట్ అయ్యారు. విజయవాడ సబ్ జైలులో ఉన్నారు.పది రోజుల క్రితం పోసాని కృష్ణమురళిని కూడా హైదరాబాద్‌లో అరెస్ట్ చేశారు ఏపీ పోలీసులు. ఆ తర్వాత పలు కేసుల విషయంలో ఆయనను వరుస పెట్టి విచారణ చేస్తున్నారు. ఇక ఇప్పుడు కొడాలి నాని వంతు వచ్చిందంటున్నారు టీడీపీ క్యాడర్. కానీ ఆయన అరెస్ట్ ఎప్పుడంటూ సోషల్ మీడియాలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చాలా మంది నేతలు నోటికి ఎంతొస్తే అంత మాట్లాడారని గుర్తు చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. ఇప్పుడు కూటమి పవర్‌లో ఉండటం..పలువురి నేతలను అరెస్ట్ చేయడంతో ఎందుకొచ్చిన తంటా అని నోరు మెదపడం లేదు నేతలు. అయితే ఇప్పుడు సైలెంట్‌గా ఉంటున్నప్పటికీ..వైసీపీ హయాంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిన వారిని అసలు వదిలిపెట్టొదని టీడీపీ క్యాడర్ అధిష్టానం మీద ప్రెజర్ పెడుతోంది. దీంతో అన్ని వివరాలు రెడ్ బుక్‌లో ఉన్నాయి. దాని ప్రకారం అంతా జరిగిపోతుందని చెబుతున్నారట టీడీపీ పెద్దలు.ఈ క్రమంలో మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ జైలులో ఉన్నారు. ఆయన మీద బలమైన సెక్షన్లతో కేసులు పెట్టారు. బెయిల్ రావడానికి చాలా సమయం పడుతుంది. ఇక పోసాని కృష్ణమురళి విషయంలోనూ ఇలాగే ఉంది. ఆయనను ఏపీలోని పలు పోలీస్ స్టేషన్లకు తిప్పుతున్నారు. కేసులు కూడా లెక్కకు మిక్కిలి ఉన్నాయి. ఇక ఈ ఇద్దరి తర్వాత ఎవరూ అంటే వైసీపీలో ఫైర్ బ్రాండ్‌గా పేరున్న మరో నేత పేరు కీలకంగా వినిపిస్తోంది. టీడీపీ కార్యకర్తల వేళ్లన్నీ మాజీ మంత్రి కొడాలి నాని వైపే చూపిస్తున్నాయి.అసలు ఆయన ఎక్కడ ఉన్నారో కూడా ఎవరికీ తెలియడం లేదంటున్నారు. కొడాలి నాని ఈ మధ్య వంశీని అరెస్టు చేసినప్పుడు జగన్ ములాఖత్‌కు వెళ్తే ఆయనతో పాటు కనిపించారు. ఇప్పుడు ఆయన మీద కూడా కేసులు పెట్టడానికి సిద్ధం అవుతోందని అంటున్నారు. నాని కూడా ఒకటి కాకపోతే ఎన్ని కేసులైనా పెట్టుకోనివ్వండి అంటూ స్టేట్‌మెంట్ ఇచ్చారు.అయితే బయటికి గంభీరంగా ఉన్నప్పటికీ..కొడాలి నానిని కూడా అరెస్ట్ భయం వెంటాడుతోందట. నెక్ట్స్ అరెస్ట్ తనదేనని ఆయన మానసికంగా సిద్ధమై ఉన్నారన్న టాక్ వినిపిస్తోంది. ఈ క్రమంలోనే ఏదైతే గద్దెందని ఆయన వాయిస్‌లో బేస్ పెంచారని అంటున్నారు.కొడాలి నానిని రెండు రకాలు రౌండప్ చేస్తారన్న టాక్ వినిపిస్తోంది. అవినీతి కేసులతో పాటు చంద్రబాబు, అనుచిత వ్యాఖ్యలు చేశారన్న దాని మీదనే కేసులు పెడతారన్న టాక్ వినిపిస్తోంది. పోసాని కేసుల మాదిరిగానే అని అంటున్నారు. చంద్రబాబు, లోకేశ్ కుటుంబాన్ని వ్యక్తిగతంగా తిట్టారని విశాఖ త్రీ టౌన్ పీఎస్‌లో కొడాలి నాని మీద ఇప్పటికే కేసు నమోదు అయింది.ఆ కేసు లింకుతో ఒక దాని తర్వాత ఒకటి అన్నట్లుగా పీటీ వారెంట్లు ఇస్తూ పోతే నాని కూడా ఇబ్బందులు ఫేస్ చేయకతప్పదన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో యువగళం పాదయాత్ర సందర్భంగా నారా లోకేష్ మీద హాట్ కామెంట్స్ చేశారు కొడాలి నాని. దాంతో కొడాలి మీద చర్యలకు టీడీపీ క్యాడర్ పట్టుబడుతుందట. అయితే సమయం చూసి నానిని కూడా అరెస్ట్ చేస్తారన్న టాక్ అయితే బలంగా వినిపిస్తోంది. చూడాలి మరి రాబోయే రోజుల్లో ఏం జరగబోతుందో..

# ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది

**అమరావతి: పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ శాసనసభలో గిరిజన సంక్షేమ శాఖ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు. 2014-2019 కాలంలో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు. అంగన్వాడీ భవనాల నిర్మాణం, పునరుద్ధరణ, మరమ్మతులు మరియు నిధుల వినియోగం వంటి ముఖ్య అంశాలపై స్పష్టమైన సమాచారం అందించారు. 2014-2019లో నిర్మించిన అంగన్వాడీ భవనాలు మొత్తం 12,496 అంగన్వాడీ భవనాలు నిర్మించబడ్డాయి.వీటిలో 6,161 భవనాలు పూర్తయ్యాయి, ఇంకా కొన్ని భవనాలు నిర్మాణ దశలో ఉన్నాయి. 3,154 భవనాలకు పునరుద్ధరణ, మరమ్మతుల నిధులు కేటాయించబడ్డాయి.వీటికి రూ. 111 కోట్లు ఖర్చు చేయబడింది.అంగన్వాడీ భవనాల నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించబడ్డాయి.ఇప్పటికే చాలా ప్రాంతాల్లో నిర్మాణ పనులు పూర్తయ్యాయి.అంగన్వాడీ కేంద్రాలను అభివృద్ధి చేసి, బాలల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతోంది. ముఖ్యమంత్రి నాయకత్వంలో, ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి కట్టుబడి ఉంది. భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం” అని మంత్రి సంధ్యారాణి తెలిపారు.

# జనసేన ఆవిర్భావ పభకు మెగా, అల్లు ఫ్యామిలీ




**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్:** జనసేన పార్టీ ఏర్పడి సరిగ్గా 10 ఏళ్ళు పూర్తి చేసుకొని 11వ ఏటలోకి అడుగుపెట్టబోతున్న సందర్భంగా, ఈ నెల మార్చి 14న పిఠాపురం లో కనివిని ఎరుగని రేంజ్ లో గ్రాండ్ గా ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరగబోతుంది. ఇందుకు సంబంరందించిన ఏర్పాట్లు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. జనసేన పార్టీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ ప్రతీ జిల్లాకు వెళ్లి కార్యకర్తలను, పార్టీ నాయకులను ఆవిర్భావ దినోత్సవాలకు పెద్ద ఎత్తున హాజరు కావాలని పిలుపునిస్తున్నారు. ఇది వరకు జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వేరు, ఈసారి జరగబోతున్న వేడుకలు వేడుకలు వేరు. ఇంతకు ముందు పవన్ కళ్యాణ్ కేవలం ఒక పార్టీ అధ్యక్షుడిగా మాత్రమే ఆవిర్భావ దినోత్సవ సభలు నిర్వహించేవాడు. ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్ కి ఉప ముఖ్యమంత్రి హోదాలో నిర్వహించబోతున్నాడు. తనని 70 వేల ఓట్లకు పైగా మెజారిటీ తో గెలిపించిన పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతగా పిఠాపురం లోనే ఈ వేడుకలను జరపబోతుండడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ సభకు దాదాపుగా ఆరు లక్షల మంది జనాలు హాజరు అవుతారని టాక్. కేవలం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అభిమానులే కాకుండా, ఇతర రాష్ట్రాల నుండి కూడా పెద్ద ఎత్తున అభిమానులు హాజరు అయ్యే అవకాశాలు ఉండడం తో ఏర్పాట్లు కూడా వచ్చే వాళ్లకు ఎలాంటి అసౌకర్యం గా ఉండకుండా ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. మార్చ్ 14వ తారీఖున సాయంత్రం నాలుగు గంటల నుండి ఈ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రారంభం కానుంది. ఇదంతా పక్కన పెడితే ఒక భారీ విజయం తర్వాత జరుపుకుంటున్న పండుగ కావడంతో, ఈ వేడుకకు మెగా ఫ్యామిలీ మొత్తం హాజరు కాబోతుందా అనే సందేహాలు ఇప్పుడు సోషల్ మీడియా లో వ్యక్తం అవుతున్నాయి. చిరంజీవి నాగబాబు, రామ్ చరణ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ వంటి వారితో పాటు అల్లు అర్జున్, అల్లు అరవింద్ వంటి వారు కూడా పాల్గొనబోతున్నారని టాక్.ఒకవేళ అల్లు అర్జున్, అల్లు అరవింద్ ఈ వేడుకల్లో పాల్గొంటే అభిమానుల ఆనందానికి హద్దులే ఉండవు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎందుకంటే చాలా కాలం నుండి మీడియా లో మెగా, అల్లు కుటుంబం మధ్య వివాదాలు ఉన్నాయని వార్తలు వినిపిస్తున్నాయి. మా మధ్య ఎలాంటి విభేధాలు లేవు, మేమంతా ఒక్కటే అనే చాటి చెప్పేందుకే అల్లు ఫ్యామిలీ ఈ ఈవెంట్ కి హాజరు కాబోతున్నట్టు సమాచారం. అంతే కాదు అల్లు అర్జున్ కి అత్యంత ఆప్తుడైన బన్నీ వాసు మార్చి 14న జరగబోయే ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సోషల్ మీడియా మ్యానేజర్ గా వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. రీసెంట్ గానే ఆయన పాలకొల్లు కి సంబంధించిన అనేక మందిని జనసేన పార్టీ లో నాదెండ్ల మనోహర్ సమక్షం లో చేర్పించాడు.

## బీజేపీ టార్గెట్ ఫిక్స్ చేసుకుందా

**రాజమండ్రి, మార్చి 11, పెన్ పవర్:** బిజెపి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు కి ఎమ్మెల్సి సీటు దక్కింది. ఖాళీ అయిన 5 ఎమ్మెల్సీ స్థానాల్లో మూడు టిడిపి, ఒకటి జనసేన తీసుకోగా పట్టుబట్టి మరి బిజెపి మరొకటి తీసుకుంది. ఇంతవరకు బానే ఉంది కానీ ఆ ఒక్క సీటు ని బిజెపి హోమ్ వీర్రాజు కు కట్ట బెట్టడం పై టిడిపి శ్రేణుల నుండి విమర్శలు ఎక్కువవుతున్నాయి. సోము వీర్రాజు బిజెపికి అత్యంత నమ్మకమైన వ్యక్తి. పార్టీకి పూర్తిగా అంకితమైపోయిన నాయకుడు. అంతవరకు ఓకే కానీ మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి సానుభూతిపరుడుగా టిడిపి శ్రేణులు భావిస్తుంటాయి. ఎందుకంటే గతంలో చంద్రబాబు నాయుడు పై ఆయన చేసిన విమర్శలే కారణం. బిజెపికి రాష్ట్ర అధ్యక్షుడుగా ఆయన ఉన్న సమయంలో టిడిపి అంటే మండిపడుతుండేవారు. ఆయన అధికంగా చేసిన విమర్శలు తెలుగుదేశం పైనే. దానితో ఇప్పుడు ఎమ్మెల్సీ స్థానాన్ని ఆయనకు ఎలా కేటాయిస్తారు అంటూ క్షేత్రస్థాయి టిడిపి కార్యకర్తలు నుండి అసహనం వ్యక్తం అవుతోంది. నిజానికి ఈ సీటును బిజెపికి చెందిన ఉత్తరాంధ్ర నాయకుడు మాధవ్ కి కేటాయిస్తారని ప్రచారం జరిగింది. కానీ సడన్ గా సోము వీర్రాజు పేరు ఖరారైంది. ప్రస్తుతానికి శాసనమండలిలో వైసిపిదే బలం. అక్కడ తమ వాయిస్ బలంగా వినిపించడానికి కూటమి నాయకులు వైసిపి పాలన లో జరిగిన తప్పులను ఎండగట్టే నాయకులకే ఎమ్మెల్సీ సీట్లు కట్టబెడుతోంది. టిడిపి నుంచి గ్రీష్మ, జనసేన నుండి నాగబాబు ఆకోవకు చెందినవారే. బిజెపి నుండి మాత్రం గతంలో టిడిపి పై విమర్శలు చేసిన సోమ వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు ఇస్తే ఆ స్థాయిలో వైసీపీపై విరుచుకుపడతారా అని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు తెలుగు తమ్ముళ్లు. సోము వీర్రాజు మెగా ఫ్యామిలీకి సన్నిహితుడు. ఆయన గతంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు అయిన వెంటనే హైదరాబాద్ వెళ్లి మరీ మెగా ఫ్యామిలీని కలిసి వచ్చారు. ప్రస్తుతం సోము వీర్రాజుకి ఎమ్మెల్సీ సీటు దక్కడం వెనక జనసేన అధిపతి పవన్ కళ్యాణ్ రిఫరెన్స్ పని చేసింది అంటున్నారు. ఏపీలో ఎలాగైనా బలపడే ప్రయత్నాలు చేస్తున్న బిజెపి తగ్గట్టుగానే వ్యూహాలు పన్నుతోంది. అందులో భాగంగానే తమకు అత్యంత నమ్మకంగా ఉండే సోము వీర్రాజుకు ఎమ్మెల్సీ సేటు కేటాయించేలా చేసింది. ప్రస్తుతం ఏపీలో ఉన్న బిజెపి నాయకుల్లో అంతో ఇంతో మాస్ ఇమేజ్ ఉన్నది సోము వీర్రాజు కు మాత్రమే. ఆయనకు ఎమ్మెల్సీ కేటాయించడం ద్వారా కార్యకర్తలకు ఒక మెసేజ్ పంపినట్టు ఉంటుందని మరింతమంది బిజెపి వైపు తిరిగే ఛాన్స్ ఉంటుందనేది వారి ఆలోచన. మాధవ్ తో పోలిస్తే సోము వీర్రాజు కాస్త దూకుడుగా ఉండే వ్యక్తి. ఇది పార్టీని మాస్ లోకి తీసుకువెళ్లడానికి ఉపయోగపడుతుందని పార్టీ అధిష్టానం భావిస్తుంది. 2027లో ఖాళీ అయ్యే ఎమ్మెల్సీ స్థానాల్లో మాధవ్ కి సీటు ఇవ్వడం ద్వారా ఎన్నికలకు దగ్గరలో ఉత్తరాంధ్ర ప్రజల కు కూడా న్యాయం చేశామనే మెసేజ్ పంపే ఆలోచన బిజెపి హై కమాండ్ చేస్తోంది. అయితే కూటమిలో చేరింది అన్న ఒకే ఒక కారణంతో రాష్ట్రంలో ఖాళీ అయ్యే ప్రతి పదవి లోనూ బిజెపి వాటాకు రావడం పై అసహనం వ్యక్తం చేస్తున్నాయి టీడీపీ శ్రేణులు. ఇప్పటికే ఒక రాజ్యసభను ఆర్ కృష్ణయ్య కోసం తీసుకు పోయారు. విజయసాయి రెడ్డి ఖాళీ చేసిన స్థానాన్ని కూడా బిజెపి అడుగుతోంది. అది కాకుండా ప్రస్తుతం ఖాళీ అయిన ఎమ్మెల్సీ స్థానాల్లోనూ ఒకటి బీజేపీ పట్టుకుపోవడం అది కూడా చంద్రబాబుపై గతంలో విమర్శలు గుప్పించిన సోము వీర్రాజు కు కేటాయించడం పై టీడీపీ శ్రేణులకు మింగుడు పడడం లేదు.

## వాసం శెట్టికి ఏమైంది

**కాకినాడ, మార్చి 11, పెన్ పవర్::** పార్టీలో చేరిన కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఎమ్మెల్యే టిక్కెట్టు దక్కించుకుని, ఎన్నికల్లో గెలిచారు. ఎవ్వరూ ఊహించని విధంగా మంత్రి పదవిని దక్కించుకున్న అదృష్టవంతునిగా ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేరు మార్మోగిపోయింది.. అయితే ఎంత తక్కువ వ్యవధిలో ఓ మంత్రి స్థాయి వరకు ఎదిగారో.. అంతే తక్కువ సమయంలో ఆయన పనితీరుపై విమర్శలు ఎదుర్కొన్నారు. పార్టీ అంతర్గత మీటింగ్‌లో టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అసహనం వ్యక్తం చేసిన ఆడియో బయటకు వచ్చి సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది.ఆ తరువాత అసెంబ్లీకి ఆలస్యంగా వస్తున్నారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కూడా వ్యాఖ్యానించడం.. ఇలా వరుసగా ఎదురైన చేదు అనుభవాలు మంత్రి వాసంశెట్టి సుభాష్‌కు ఒకింత ఇబ్బందికి గురిచేశాయి. అయితే రామచంద్రపురం నియోజకవర్గంలో ఇప్పుడు ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం చర్యల ద్వారా వాసంశెట్టి సుభాష్ ఇబ్బంది ఎదుర్కొంటున్నట్లు తెలుస్తోంది. ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం నియోజకవర్గంలో అంతా తానై వ్యవహరిస్తున్నారని.. మరోవైపు పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారిని సైతం పక్కన పెడుతున్నారని క్యాడర్ లో వినిపిస్తోంది.రామచంద్రపురంలో ఒకప్పటి టీడీపీ క్యాడర్ అంతా అంటీ ముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. దీనికి ప్రధానంగా మంత్రి సుభాష్ తండ్రి సత్యం చర్యలే కారణమన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అప్పట్లో సుభాష్ అభ్యర్థిత్వాన్ని వ్యతిరేకించిన వారిని పనిగట్టుకుని పక్కన పెట్టి ఎందులోనూ ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నది మరో ఆరోపణ. ఇదిలా ఉంటే పార్టీ కార్యకర్తల నుంచి అధికారుల వరకు అంతా మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేరునే జపం చేయడం.. ప్రతీ అభివృద్ధి పనుల విషయంలోనూ ఆయన పేరు పనిగట్టుకుని చెప్పించుకోవడం ఇక్కడ అసలు ఎమ్మెల్యే సుభాష్‌నా లేక ఆయన తండ్రి సత్యంనా అన్నంతగా సామాన్య ప్రజలు కన్ఫ్యూజ్ అవుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.. ఇంకా విచిత్రం ఏంటంటే మంత్రి సుభాష్ నియోజకవర్గంలో లేకపోయినా అన్నీ తానై మంత్రి తండ్రి వాసంశెట్టి సత్యం కానిచ్చేయడం, దానికి అధికారులు సైతం హాజరు అవ్వడం, ఆపై పబ్లిక్ రిలేషన్స్‌శాఖ అధికారులు సైతం ఆయన పేరుమీదే ప్రెస్‌నోట్ రిలీజ్ చేయడం కనిపిస్తోందని కొందరు బహిరంగంగానే విమర్శిస్తున్నారు... మంత్రి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం ఎలాంటి రాజకీయ పదవిలో లేరు. మంత్రికి తండ్రి కావడంతో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్‌గా కొనసాగుతున్నారు. అదే పేరుతోనే నియోజకవర్గంలో అంతా చక్రం తిప్పుతున్నారని, వాసంశెట్టి సుభాష్ విజయం కోసం పనిచేసిన వారిని సైతం పట్టించుకోవడం లేదని క్యాడర్ అసంతృప్తిగా ఉంది. రామచంద్రపురం నియోజకవర్గంలో ఇటీవల మహాశివరాత్రిని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమాల్లో మంత్రి వాసంశెట్టి సుభాష్ కంటే ఆయన తండ్రి సత్యం పేరే ప్రముఖంగా వినిపించింది. స్థానికంగా ఏమైనా ప్రకటనలు వచ్చినా వాసంశెట్టి ఫౌండేషన్ ఛైర్మన్ పేరుతోనే వెలువడుతున్నాయి. చాలా కార్యక్రమాల్లో మంత్రి సుభాష్ కంటే ఆయన తండ్రి వాసంశెట్టి సత్యం పేరు ఎక్కువగా వినిపిస్తోందని చెబుతున్నారు. అన్నీ తానై తండ్రి నడిపిస్తున్నా.. మంత్రి వాసంశెట్టి సుభాష్ ఏం చేస్తున్నారని పార్టీ శ్రేణులు గుర్రుగా ఉన్నాయని తెలుస్తోంది.

# టైటిల్ గెలిపించినా నన్ను ఎవరూ పట్టించుకోలేదు: శ్రేయాస్ అయ్యర్




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్ వేదికగా 2023 వన్డే వరల్డ్ కప్ తర్వాత శ్రేయాస్ అయ్యర్ కు బ్యాడ్ టైం స్టార్ట్ అయింది. బీసీసీఐ చెప్పిన మాట వినకుండా దేశవాళీ క్రికెట్ లో ఆడకుండా సెంట్రల్ కాంట్రాక్టు కోల్పోయాడు. టెస్టుల్లో పేలవ ఫామ్ తో మూడు ఫార్మాట్ లలో భారత జట్టులో చోటు సంపాదించలేకపోయాడు. అయితే ఐపీఎల్ తో అయ్యర్ కెరీర్ బౌన్స్ బ్యాక్ అయింది. ఐపీఎల్ టైటిల్ గెలిపించిన తర్వాత దేశవాళీ క్రికెట్ లో అదరగొట్టాడు.
రంజీ ట్రోఫీ, ముస్తాక్ అలీ ట్రోఫీలో అద్భుతంగా రాణించి భారత జట్టులో చోటు సంపాదించాడు. ఇటీవలే ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలో జట్టు టైటిల్ సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తం 248 పరుగులు చేసిన అయ్యర్ అత్యధిక పరుగులు చేసిన రెండో ప్లేయర్ గా నిలిచాడు. ప్రస్తుతం ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచి విజయానందంలో ఉన్న అయ్యర్ ఐపీఎల్ లో తనకు గుర్తిపు లభించలేదని ఎమోషనల్ కామెంట్స్ చేశాడు. "ఐపీఎల్ గెలవడం ప్రధాన లక్ష్యం. అదృష్టవశాత్తూ నేను గెలిచాను. ఐపీఎల్ గెలిచిన తర్వాత నేను కోరుకున్న గుర్తింపు పొందలేదని నేను వ్యక్తిగతంగా భావించాను. ఎవరూ గుర్తించకపోయినా మీరు సరైన పనులు చేస్తూ ముందుకు సాగాలి. అది చాలా ముఖ్యం. నేను అదే చేశాను". అని అయ్యర్ అన్నాడు. అయ్యర్ కెప్టెన్సీలో కోల్ కతా నైట్ రైడర్స్ 2024 ఐపీఎల్ టైటిల్ ను గెలిచింది. ఏ సమయంలో క్రెడిట్ అంతా హెడ్ కోచ్ గంభీర్ కు దక్కగా శ్రేయాస్ అయ్యర్ కు పెద్దగా గుర్తింపు రాలేదు. 2025 ఐపీఎల్ సీజన్ లో అయ్యర్ ను కేకేఆర్ జట్టు రిటైన్ చేసుకోకుండా బిగ్ షాక్ ఇచ్చింది.
ఈ సందర్భంగా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ గురించి కూడా మాట్లాడాడు. కొన్ని సార్లు నేను చేసిన ప్రయత్నాలకు సరైన గుర్తింపు లభించకపోయినా నేను చాలా సంతృప్తికరంగా ఉంటాను. ఇక్కడ వికెట్లు బ్యాటింగ్ చేయడానికి అంతగా అనుకూలంగా ఉండవు. బౌలర్లు సరైన లెంగ్త్ లో బౌలింగ్ చేస్తున్నప్పుడు సింగిల్స్ తీయడం చాలా కష్టం. రెండు సిక్సర్లు కొడితే మ్యాచ్ మనవైపుకు మళ్లుతుందని ఆశించాను. అదృష్టవశాతూ కీలక సమయాల్లో నేను సిక్సర్లు కొట్టగలిగాను".అని అయ్యర్ అన్నాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో అద్భుత ప్రదర్శన తర్వాత టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ అయ్యర్‌ను జట్టులో 'సైలెంట్ హీరో' అని ప్రశంసించాడు. ఐపీఎల్ వేలంలో రెండో అత్యధిక ధర పలికిన టీమిండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. గత సీజన్‌లో కెప్టెన్‌గా కోల్‌కతా నైట్ రైడర్స్‌కు ట్రోఫీ అందించిన అయ్యర్‌ను ఈ సీజన్ వేలంలో పంజాబ్ రూ. 26.75 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది. 2015లో ఐపీఎల్‌లో అడుగు పెట్టిన శ్రేయస్ తొలుత ఢిల్లీ క్యాపిటల్స్ జట్టులో ఉన్నాడు. 2018 సీజన్ మధ్యలో ఆ టీమ్ కెప్టెన్సీ చేపట్టాడు. వరుసగా మూడు సీజన్లు ఆ టీమ్‌ను ప్లే ఆఫ్స్ చేర్చాడు. ఆ తర్వాత కేకేఆర్ జట్టులో చేరాడు.

# ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య స్పెషల్ పింక్ బాల్ టెస్ట్.. ఎప్పుడు, ఎందుకంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్ మధ్య జరిగే యాషెస్ మ్యాచ్ లకు ఎంత స్పెషల్ క్రేజ్ ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ రెండు జట్ల మధ్య జరిగే 5 టెస్టు మ్యాచ్ ల సిరీస్ కు వరల్డ్ కప్ కు మించిన ఫాలోయింగ్ ఉంటుంది. టెస్ట్ క్రికెట్ లో ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా మధ్య జరిగే సమరాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంటారు. ఈ రెండు జట్లు మరో చారిత్రాత్మక మ్యాచ్ ఆడేందుకు సిద్ధమయ్యాయి. 150 ఏళ్ల టెస్ట్ క్రికెట్‌ను పురస్కరించుకుని 2027లో ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మ్యాచ్ ఆడనున్నాయి.
1877 లో మొదలైన టెస్ట్ క్రికెట్ 2027 కు 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటుంది. ఈ స్పెషల్ మ్యాచ్ కు ఐకానిక్ మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్ ఆతిథ్యమిస్తుంది. మార్చి 1877లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య మొదటిసారి టెస్ట్ మ్యాచ్ జరిగింది. ఇదే తొలి అంతర్జాతీయ మ్యాచ్ కావడం విశేషం. 1977 లో టెస్ట్ క్రికెట్ 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మధ్య స్పెషల్ మ్యాచ్ జరగ్గా.. 45 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందింది. ఈ చారిత్రాత్మక మ్యాచ్.. డే-నైట్ టెస్ట్ మ్యాచ్ గా క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మార్చి 11-15 తేదీలలో ఈ పింక్ బాల్ టెస్ట్ మ్యాచ్ జరుగుతుంది. 2026 డిసెంబర్, జనవరి లో ఆస్ట్రేలియా గడ్డపై న్యూజిలాండ్ తో నాలుగు టెస్టులు ఆడాల్సి ఉంది. ఆ తర్వాత 2027 ఫిబ్రవరి, మార్చి నెలలో భారత్ లో టెస్ట్ పర్యటన ఉంటుంది. ఐపీఎల్ తర్వాత వరల్డ్ టెస్ట్ ఛాంపియన్స్ షిప్ ఫైనల్ జరుగుతుంది. 2027 చివర్లో వన్డే వరల్డ్ కప్ జరగనుంది.

# ప్రపంచం మొత్తం జట్టుగా వచ్చినా ఇండియాను ఓడించలేదు: పాక్ మాజీ క్రికెటర్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఛాంపియన్స్ ట్రోఫీలో హైబ్రిడ్ మోడల్ కారణంగా భారత జట్టు అన్ని మ్యాచ్ లను దుబాయ్ లోనే ఆడాల్సి వచ్చింది. మరోవైపు మిగిలిన జట్లు మాత్రం పాకిస్థాన్ నుంచి దుబాయ్ కు తిరగాల్సి వచ్చింది. దుబాయ్ పరిస్థితులకు త్వరగా అలవాటు పడిన టీమిండియా టోర్నీలో ఒక్క ఓటమి లేకుండా టైటిల్ గెలిచింది. వరుస విజయాలు సాధిస్తూ మ్యాచ్ లన్నీ ఏకపక్షంగా మార్చేశాయి. సమిష్టిగా ఆడుతూ ప్రతి ఒక్కరూ భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు. జట్టులో ప్రతి ఒక్కరు కూడా టాప్ ఫామ్ లో ఉన్నారు. ప్రస్తుతం టీమిండియాను ఓడించడం ఏ జట్టుకైనా సవాలే. భారత జట్టు ప్రస్తుతం ఉన్న ఫామ్ గురించి పాకిస్థాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది ప్రశంసల వర్షం కురిపించాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినందుకు జట్టుకు శుభాకాంక్షలు తెలిపాడు. అఫ్రిది భారత క్రికెట్ జట్టుకు ఇచ్చిన ఒక ప్రశంస సోషల్ మీడియాలో తెగ వైరల్ గా మారుతుంది. సమా టీవీలో మాట్లాడుతూ.. "ఈ టోర్నీ గెలవడానికి భారత జట్టు అర్హులు. వారు తమ అన్ని మ్యాచ్‌లను ఒకే చోట ఆడారు. వేదికను మార్చలేదు కాబట్టి వారికి పరిస్థితులు తెలుసని నేను అంగీకరిస్తున్నాను. టీమ్ సెలక్షన్ అద్భుతంగా ఉంది. నేను దుబాయ్ లో చాలా మ్యాచ్ లను ఆడాను. ఇక్కడ మేము మ్యాచ్ లు ఆడేటప్పుడు స్పిన్నర్లను ఎటాకింగ్ చేసేవాళ్ళం. దుబాయ్ లో స్పిన్నర్ల కీలక పాత్ర పోషిస్తారు. జట్టు ఎంపిక చాలా బాగుంది. ఒకసారి భారత జట్టును చూసినట్లయితే ఓపెనర్ల నుండి మిడిల్ ఆర్డర్ వరకు అద్భుతంగా ఉంది. ఆల్ రౌండర్లు, గొప్ప స్పిన్నర్లు, ఫాస్ట్ బౌలర్ల ఇలా ప్రతి ఒక్కరూ మ్యాచ్ విన్నర్లే. దుబాయ్ లో ఇండియాపై ప్రపంచ క్రికెట్ మొత్తం ఒక జట్టుగా ఏర్పడినా విజయం సాధించలేదు. టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఓడిపోకుండా ముందుకు సాగిన ఏకైక జట్టు భారత్. అత్యుత్తమ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా లేకపోయినా.. ఈ ఫార్మాట్‌లో ఫామ్‌లో ఉన్న మహ్మద్ సిరాజ్‌ను ఎంపిక చేయకపోయినా.. నలుగురు స్పిన్నర్లకు మద్దతు ఇచ్చిన కూడా భారత్ టైటిల్ గెలిచింది". అని అఫ్రిది అన్నాడు.



దిశా పటానీ యొక్క డ్యూయీ మేకప్ మరియు చిక్ స్టైల్ మిమ్మల్ని సమ్మర్‌కు సిద్ధం చేసింది

# సూపర్ స్టార్ ఫ్యాన్స్.. ఇంత నమ్మకం ఏంటో..?



సెట్స్ మీద ఉన్న స్టార్ సినిమా నుంచి ఎలాంటి లీక్స్ రాకుండా జాగ్రత్తపడుతుంటారు. ఇక రాజమౌళి లాంటి డైరెక్టర్ అయితే స్ట్రిక్ట్ కండీషన్స్ తో ఈ రూల్స్ పాటిస్తాడు. సూపర్ స్టార్ మహేష్ తో రాజమౌళి చేస్తున్న సినిమా షూటింగ్ జరుపుకుంటుంది. ఒడిశాలో జరుగుతున్న ఈ సినిమా షూటింగ్ నుంచి ఒక క్లిప్ సోషల్ మీడియాలో లీక్ అయ్యింది. మహేష్ అలా నడుచుకుంటూ వస్తుంటే ఒకరు వచ్చి నెడుతుంటాడు.. అలా నెట్టుకుంటూ వచ్చి ఒకతని ముందు మోకాళ్ల మీద కూర్చుంటాడు. ఐతే ఆ సీన్ చూస్తే రాజమౌళి సినిమా కోసం చేస్తున్న సీన్ లా అనిపించలేదు. సినిమా షూటింగ్ నుంచి లీకైన వీడియోనే కానీ రాజమౌళి అంత భారీ బడ్జెట్ తో చేస్తున్న సినిమా ఫీల్ అయితే దానికి రాలేదు. మహేష్ రాజమౌళి సినిమా దగ్గర దగ్గర 1000 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కుతుందని టాక్. అలాంటి సినిమాలో అలా నాసిరకం సీన్ ఉంటుందని సూపర్ స్టార్ ఫ్యాన్స్ అనుకోవట్లేదు. ఈ వీడియో లీకేజీ మ్యాటర్ ఏమో తెలియదు కానీ జక్కన్న షూటింగ్ చేస్తున్న విధానం ఫ్యాన్స్ కు అంతు చిక్కట్లేదు. రాజమౌళి సినిమా చేస్తున్న హంగామా ఎక్కడ కనిపించట్లేదు. సైలెంట్ గా షూట్ చేస్తున్నారనే టాక్ ఉన్నా సినిమాకు హై తెచ్చేలా రాజమౌళి ఎలాంటి క్లూస్ ఇవ్వట్లేదు. మరి అసలు రాజమౌళి ప్లాన్ ఏంటి ఆయన మహేష్ 29 సినిమా గురించి ఏం ఆలోచిస్తున్నాడు అన్నది తెలియాల్సి ఉంది.

ఆఫ్రికా అడవుల్లో షూటింగ్ చేస్తారన్న టాక్ వినిపిస్తున్నా అది ఎప్పుడన్నది క్లారిటీ రావట్లేదు. మహేష్ సినిమా జక్కన్న ప్లాన్ ఏంటి.. సినిమాకు ముందు ఇదివరకు ప్రెస్ మీట్ పెట్టి సెట్స్ మీదకు వెళ్లే రాజమౌళి మహేష్ సినిమాకు ఎందుకు అలా చేయలేదు. ఇలాంటి డౌట్లు చాలానే ఉన్నాయి. మహేష్ రాజమౌళి ఇద్దరు స్టార్ కాంబోలో చేస్తున్న ఈ సినిమాపై అంచనాలైతే ఆకాశాన్ని అంటేలా ఉన్నాయి. కానీ సినిమా గురించి అప్డేట్స్ మాత్రం అసలు రావట్లేదు. మరి ఈ సినిమా గురించి వీడియో లీక్స్, గాసిప్స్ ఇవన్నీ ఫుల్ స్టాప్ పడాలంటే మాత్రం సినిమా గురించి రాజమౌళి ప్రెస్ మీట్ పెట్టాలని ఆశిస్తున్నారు. ఎస్.ఎస్.ఎం.బి 29 లీకైన వీడియోపై సూపర్ స్టార్ ఫ్యాన్స్ మాత్రం ఆ వీడియోలో ఏం లేదు. అయినా జక్కన్న సినిమా గురించి అంత కంగారు పడాల్సిన అవసరం లేదని రిలాక్స్ అవుతున్నారు.

పావని కరణం తన మొదటి అవార్డ్ షోలో చీరలో సొగసైనదిగా కనిపిస్తుంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com